నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 30, మే 2024 | 16 పేజీలు





# రేపటి లోపు ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



16లో...



## సీఎంఆర్‌పై సీరియస్

- సూర్యాపేట జిల్లాలో ఇద్దరు అరెస్ట్
- మిల్లర్ల నుండి సెక్యూరిటీ డిపాజిట్ తీసుకునే యోచన
- నిర్లక్ష్యం చేస్తున్న మిల్లర్లపై చర్యలు
- అక్రమ రేషన్ బియ్యం దందాపై మరింత నిఘా

ప్రభాతవార్త, సూర్యాపేట: వానాకాలం సీజన్ 2023-24 సంవత్సరానికి సంబంధించి సీంఎర్ అప్పగించే విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రభుత్వము, పౌర సరఫరాల అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. సీఎంఆర్ అప్పగించాలని మిల్లర్లకు కొంతకాలంగా సమయం ఇస్తూ వచ్చారు. అయినప్పటికీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ జాప్యం చేస్తుండడంతో ప్రభుత్వము మిల్లర్లపై ఉక్కు పాదం మోపేందుకు సిద్ధమైంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వము రైతుల నుండి ధాన్యాన్ని తీసుకొని సీఎంఆర్ నిమిత్తం మిల్లర్లకు అప్పజెప్తుంది. ఈ తంతు ప్రతి సంవత్సరం జరుగుతూనే ఉంటుంది. తిరిగి ప్రభుత్వము నిర్ణయించిన సమయంలోపు మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్‌ను అప్పజెప్పాల్సి ఉంటుంది. తప్పుడు మార్గాలను అనుసరిస్తూ అక్రమాలకు పాల్పడుతూ మిల్లర్లు నిర్లక్ష్య ధోరణిని కనసరుస్తుండడంతో ప్రభుత్వము సీఎంఆర్ విషయంలో సీరియస్‌ను పెంచింది. ప్రభుత్వము అందజేసిన ధాన్యాన్ని మిల్లర్లు మిల్లుల్లో మరో ఆడించి బియ్యాన్ని నిర్దేశించిన సమయానికి ప్రభుత్వానికి అప్పగించాలి. ఈ విషయంలో మిల్లర్లు చేస్తున్న జాప్యం సమస్యగా మారుతుంది. ప్రభుత్వము, అదికారులు మిల్లర్లపై ఒత్తిడి చేస్తుంటే మరింత మొండికేస్తున్నారు.

వివరాలు 2లో..

## అక్రమంగా తరలిస్తున్న 15 మూగజీవాలు మృతి



- మట్టపల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలలో బయటపడ్డ అక్రమ తరలింపు
- కంటెయినర్‌లో తరలిస్తుండగా ఊపిరాడక మృతి చెందిన మూగ జీవాలు
- ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు

మఠంపల్లి మే 29 ప్రభాతవార్త : భారతదేశంలో హిందువులు గోవును అనునిత్యం ఆరాధిస్తుంటారు. గోవులను రక్షించడం అంటే పరమాత్ముడిని పూజించడమే అని శాస్త్రాలు చెపుతున్నాయి. గోవులను అక్రమంగా తరలించడం, గోవధ నిషేధించినప్పటికీ ప్రతిరోజు ఏదో ఒక రూపంలో మూగజీవాలను కబేళాలకు తరలించి వాటిని వధిస్తున్నారు. ఎన్ని కఠినమైన చట్టాలు తీసుకువచ్చినా అక్రమార్కులు పోలీసులు, అధికారుల కంటపడకుండా అక్రమ మార్గంలో మూగ జీవాలను కబేళాలకు తరలించి వధిస్తున్నారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి ఆంధ్రా, తెలంగాణ సరిహదు ప్రాంతం పోలీసులు ఇక్కడ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి అక్రమరవాణాను అరికట్టేందుకు అనునిత్యం వాహనాలను తనిఖీ చేస్తుంటారు.

2లో...

## దొడ్లు కడిగేదెవరు?

- రూ.కోట్లు ఖర్చుపెడుతున్నా కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



ప్రభాతవార్త భువనగిరి : ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నా అధికారుల పర్యవేక్షణలోపం మూలంగా నిర్దేశించిన లక్ష్యాలను నెరవేరకుండానే నీరుగారిపోతున్నాయి. ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం లక్షలాది రూపాయలను వెచ్చించి తాత్కాలిక మరమ్మత్తులను చేపట్టి చేతులు దులుపుకుంటుండంతో విద్యార్థులకు మెరుగైన విద్యాసేవలను అందకుండా పోతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను లక్షలను వెచ్చించి మరుగుదొడ్లు, మూత్రశాలలను నిర్మిస్తున్నా వాటిని కడిగే నాథుడే కరవవ్వడంతో నిరుపయోగంగా మారుతున్నాయే తప్ప విద్యార్థులకు ప్రయోజనకారంగా మారడంలేదు.

2లో..

# అక్రమంగా తరలిస్తున్న 15 మూగజీవాలు మృతి

మొదటి పేజీ తరువాయి



పోలీసులు కళ్లు కప్పి గోవులను తరలించేందుకు ఇద్దరు వ్యక్తులు 26 గోవులను ఒక కంటెయినర్‌లో గాలి అడకుండా బంధించి చెక్ పోస్ట్ వద్ద నుండి వాహనాన్ని తరలించేందుకు ప్రయత ్నం చేయగా అనుమానం వచ్చిన పోలీసులు కంటెయినర్‌ను ఆపి లోపల చూడగా మూగజీవాలు ఒక దానిపై ఒకటి పడి ఊపిరాడకుండా ఉనా ్నయి. దీనిలో 15 గోవులు మృతి చెంది ఉండగా, కొన్ని గోవులు కాళ్లు విరిగి, దెబ్బలు తగిలి ఉన్నాయి. వెంటనే మఠంపల్లి ఎస్ఐకు సమాచారం అందించడంతో హుటాహుటిన చెక్ పోస్ట్ వద్దకు చేరుకొని నిందితులను, వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. చనిపోయిన 15 గోవులకు పశువైద్యాధికారి ద్వారా పోస్ట్‌మార్టం నిర్వహించి గాయపడిన గోవులకు చికిత్స అందిస్తున్నారు. బతికి ఉన్న 9 ఎద్దులను నల్లగొండ గోశాలకు తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా సత్యసాయి జిల్లా కదిరికి చెందిన ఒక వ్యక్తి, తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులను గుర్తించారు. కెఎ01ఎఎన్ 85 50 నెంబర్ గల కంటెయినర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం నిందితులపై ఐపిసి 428, ఐపిసి 429 కేసులు నమోదు చేయాలని, గోవులకు గాలి తగలకుండా కంటెయినర్‌లో కుక్కి ఓవర్ లోడ్‌తో తీసుకెళ్లడం, ఒక లారీలో 6 గోవుల కంటే ఎక్కువ గోవులను రవాణా చేయడం, మూసి వేయబడిన వాహనాలలో గోవులను తరలించడం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సీఎంఆర్‌పై సీరియస్

మొదటి పేజీ తరువాయి

రెండు మూడు సీజన్‌లు గడిచిన్పటికీ సీఎంఆర్ అప్పగించకపోవడం అధికారులకు మింగుడు పడని సమసనయగా తయారైంది. ఒక దశలో పౌరసరఫరాల అధికారులకు, మిల్లర్లకు మధ్య వాదనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. కొన్ని సందర్భాల్లో అధికారులే తగ్గి మిల్లర్లను సీఎంఆర్ అప్పగించాలని సామరస్య ధోరణిలో వ్యవహరించాల్సి న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అధికారులు మిల్లర్లపై మరింత ఉక్కు పాదం మోపనన్నారు. సూర్యాపేటలో ఈ నెల 28న కలెక్టర్ ఎస్. వెంకట్రావు మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. 2023-24 వానాకాలం సీజన్ సీఎంఆర్ రైస్ డెలివరీ జూన్ 15లోపు చేయాలని ఆదేశించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశానికి హాజరుకాని పలువురు మిల్లర్లకు రెవెన్యూ సమన్స్ జారీ చేయాలని ఆదేశించారు. గడువులోపు సీఎంఆర్ రైస్ డెలివరీ చేయకపోతే పరిస్థితులు మరోలా ఉండనున్నాయి. ఇప్పటికే సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టిన విషయమై ఇద్దరు రైస్ మిల్లర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు నిరూపణ కావడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి అందుకు బాధ్యులైన ఇద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయం కొంత మేరకు గోప్యంగా ఉంచారు. జిల్లాలో సీఎంఆర్ విషయంలో లోతుగా విచారణ చేస్తే మరిన్ని విషయాలు, లోసగులు బయటపడే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖలో యు టాక్స్ విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని బీజెపి, బీఆర్ఎస్ నేతలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని కమిటీ వేసి విచారణ జరిపి నిజాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తుండడంతో సీఎంఆర్ అప్పగించే విషయంలో రైస్ మిల్లర్లపై మరింత ఒత్తిడి పెరిగింది. ప్రభుత్వం కూడా వాస్తవాలను తెలియపరిచేందుకు సిద్ధం అవుతుంది. సీఎంఆర్ నిర్ణయించిన గడువులోపు ఇవ్వకపోతే మిల్లులను బ్లాక్లిస్టులో పెట్టేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. సీరియస్‌గా పరిస్థితులను సమీక్షిస్తూ గాడిలో పెట్టే పనిలో ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వము మిల్లర్లకు ధాన్యం ఇస్తే సెక్యూరిగా కొంత డబ్బు డిపాజిట్ చేసుకొని మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది. గడువులోపు మిల్లర్లు సీఎంఆర్ బియ్యం ఇవ్వని పక్షంలో ప్రభుత్వము వద్ద ఉన్న డిపాజిట్‌ను జప్తు చేసేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి అంతగా నష్టం వాటిల్లకపోయేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి బీఆర్ఎస్ ప్రభుత్వము అధికారం చేపట్టిన తర్వాత సెక్యూరిటీ డిపాజిట్ లేకుండా ధాన్యం ఇస్తుంది. ఈ నేపథ్యంలో సీఎంఆర్ అప్పగించే విషయంలో మిల్లర్లు ఆలస్యం చేస్తూ కాలం గడుపుతున్నారు. ఈ క్రమంలో పలువురు రైస్ మిల్లర్లపై కేసులు కూడా నమోదు చేశారు. సూర్యాపేట జిల్లాలో జూన్ 15లోపు సీఎంఆర్ అప్పగించకపోతే కఠిన చర్యలు మిల్లర్లపై తీసుకునేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఇది ఇలా ఉండగా కొందరు మిల్లర్లు రేషన్ బియ్యాన్ని సీఎంఆర్‌గా ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు సమాచారం. దీంతో అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ కొనుగోలు అమ్మకాలు ఇప్పటికి కొనసాగుతున్నాయి. పలు నియోజకవర్గాల్లో రేషన్ బియ్యం దందాకు అడ్డుకట్ట వేస్తున్నప్పటికీ పరిస్థితి అదుపులోకి రావడం లేదు. కోదాడ, సూర్యాపేటతో పాటు పలు నియోజకవర్గాలలో అక్రమ రేషన్ వ్యాపారం నేటకీ కొనసాగుతుంది. పిడి యాక్టులు పెడుతున్నప్పటికీ నామ మాత్రం గానే నియంత్రణ జరుతుంది. ఏది ఏమైనా సిఎంఆర్ అప్పగించే విషయంలో మిల్లర్లపై అధికారులు ఆగ్రహంతో ఉన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

# దొడ్లు కడిగేదెవరు

మొదటి పేజీ తరువాయి

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్మించిన మరుగుదొడ్లను, మూత్రశాలలను శుభ్రం చేయడానికి 2017 సంవత్స రంలో ప్రభుత్వ మెమోనెం.3293,మార్చి 2017న జారీచేసిన మార్గదర్శకాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ల నియామకానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 636పాఠశాలల్లో 730 స్కావెంజర్ల నియామకానికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతోపాటు ప్రతి నెల వారికి రూ.2500ల చొప్పున వేతనాలు చెల్లింపులు జరిగాయి. దీంతో పాఠశాల ఆవరణ శుభ్రం చేయడంతోపాటు మరుగుదొడ్లు,మూత్రశాలలను శుభ్రం కావడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల వారిని తొలగించడంతో లక్షలాది రూపాయాలను వెచ్చించి మరుగుదొడ్లు,మూత్రశాలలు నిర్మించినప్పటికీ వాటిని కడిగే నాథుడే కరువవ్వడంతో అనతికాలంలోనే దుర్గంధం వెదజల్లే పరిస్థితి దాపురించింది. వాస్తవంగా ఉమ్మడి జిల్లాలో 3211 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సూర్యాపేట జిల్లాలో 885 పాఠశాలల్లో 991మంది స్కావెంజర్లు, నల్లగొండ జిల్లాలో 1300 పాఠశాలలు ఉండగా 1439మంది స్కావెంజర్లను నియమించింది. ఇటీవల వారిని తొలగింపునకు గురిచేయడంతో లక్షలాది రూపాయలను వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లు నిరూపయోగంగా మారుతున్నాయే తప్ప విద్యార్థులకు ఉపయోగకరంగా లేకుండా పోయాయి. ఇటీవల ప్రభుత్వం యాదాద్రి జిల్లాలో 519 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం రూ.20.13కోట్ల నిధులను విడుదల చేసింది. ఇట్టి నిధులను సైతం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆయా గ్రామాల సంఘబంధాల కమిటీల పేరుమీద ఖాతాలను ఓపెన్ చేసి ఇట్టి నిధులను విడుదల చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో పనులు చేయకుండా నిధులను ఖర్చు చేసినట్లు,ఖాకి లెక్కలను సృష్టించే పనిలో నిమగ్నమైనట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల నిమిత్తం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నా అధికారుల పర్యవేక్షణ లోపభూయిష్టంగా మారడంతో నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశాలు పుష్కలంగా కన్పిస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన ఆశయాల మేరకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రయివేట్ పాఠశాలల ఆగడాలకు ఏమేరకు కల్లెం వేసి గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే విద్యాబోధనపై ఏమేరకు నమ్మకం కలిగిస్తారో చూడాలి.

## ఉచిత వైద్య సేవలు అందించటంలో ఎంతో సంతృప్తి

**డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి**



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** గ్రామీణ పేద వృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందిం చటంలో ఎంతో సంతృప్తి ఉం దని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి. లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. యా దగిరిగుట్ట మండలంలోని సై దాపురం గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం ఇం డియన్ రెడ్ క్రాస్ సొసైటీ యా దాద్రి భువనగిరి జిల్లా శాఖ సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని వృద్ధులకు తమ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. వారికి ఉచితంగా అందించే పరీక్షలు, మందులు మరింత తోడ్పాటు ఇస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు ఇలాంటి సిద్ధి శిబిరాలను సద్వినియోగం చేసుక ోవాలని కోరారు. ఈ కార్య్ర కమంలో డాక్టర్ చల్లా జయశ్రీ 86 మందికి ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ రెడ్డి బాలాజీ డివిజన్ అధ్యక్షుడు సద్ది వెంకటరెడ్డి, జిల్లా డైరెక్టర్లు కే.ప్రభాకర్ రెడ్డి, హమీద్, ఎస్ఎన్ చారి, డివిజన్ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఏఎన్ఎం డిపోలమ్మ, ఆశ వర్కర్ ఎం.సుమతి, రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎస్పీ ఉపేందర్, స్పందన, బయ్యని రాజు తదితరులు పాల్గొన్నారు. -ఏకగ్రీవంగా సైదాపురం గ్రామ కమిటీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సైదాపురం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి ప్రకటించారు. చైర్మన్‌గా మూలపాటి వెంకటేష్, వైస్ చైర్మన్‌గా గుండ నరసింహా, కోశాధికారిగా సారాజి లక్ష్మయ్య, డైరెక్టర్లుగా పల్లె నరేందర్, మానుపాటి కృష్ణయ్య, బాలరాజు, భరత్ కుమార్ గౌడ్, డి.రామ నరసయ్య, టి.మల్లేష్, బి.భాగ్యమ్మ, సుమతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పెండింగ్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి: ఎస్పీ రాహుల్ హెగ్డే



**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు అదనపు ఎస్పీ నాగేశ్వర రావు కలిసి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు వేగంగా దర్యాప్తు చేసి చార్జ్ షీట్ త్వరగా కోర్టులకు పంపించాలి, ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా చేయాలి, కేసు అధారాలుగా టెక్నికల్ ఆధారాలను రికార్డ్ చేసుకోవాలని, దొంగతనం కేసులు త్వరగా చేదించాలి అని ఎస్పీ అధికారులకు సూచించారు. గంజాయి కేసుల నమోదు, సైబర్ నేరాల నమోదు రికవరీలలో ప్రణాళిక ప్రకారం పని చేఆయలని తెలిపినారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్య పరచాలి అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ గంజాయి, గుట్కా పై క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి జిల్లాలోకి అమకాలు సరఫరా లేకుండా నిరోధించాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది అందరూ తమ విధులను సమర్థంగా నిర్వహించేలా ఎప్పటికప్పుడు వారిని ప్రోత్స హించాలి, అందుబాటులో ఉన్న సిబ్బందిని పటిష్టంగా వినియోగించాలని కోరారు. రోడ్డు భద్రత విషయంలో నిత్యం తనిఖీలు చేస్తూ ఎన్ఫోర్స్మెంట్ కటినంగా నిర్వహించాలని, రోడ్డు నియమ నిభందనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వాటిని నివారించడం కోసం అనుక్షణం కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశం నందు కోదాడ సబ్ డివిజన్ డిఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, పాండరి, సిఐలు, డిసిఆర్‌బి, ఐటి కోర్ ఎస్ ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## రక్తపోటును నియంత్రించాలి : ఎయిమ్స్ డైరెక్టర్ డా॥వికాస్ బాటియా

*బీబీనగర్, మే 29 (ప్రభాతవార్త*



అధిక రక్తపోటును ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నియంత్రించుకోవాలని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ॥ డా॥వికాస్ బాటియా అన్నారు. మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస ్పత్రిలో ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక రక్తపోటును ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ నియంత్రించుకోవాలని సూచించారు. అధిక రక్తపోటుపై అవగాహన క్యాంపులో నిర్వహించారు. క్యాంపులో మూడు గ్రూపుల ద్వారా 160 మంది పాల్గొని అవగాహన కార్యక్రమాలతో పాటు నియంత్రణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నితిన్ అశోక్ జాన్, అఫిషియేటింగ్ డీన్ డా॥మహేశ్వర్ లక్ష్మీరెడ్డి, అఫిషేటింగ్ ఎమ్మెస్ నీరజ అగర్వాల్, నోడల్ అధికారి గోవిందరావు, డా॥శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాల తనిఖీలు

*బీబీనగర్, మే 29 (ప్రభాతవార్త*



మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థులకు తయారు చేయిస్తున్న ఏకరూప దుస్తుల తయారీ కుట్టు కేంద్రాన్ని బుధవారం కొండమడుగు, జియాపల్లి గ్రామాల్లోని కేంద్రాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కృషన్ సందర్శించి మహిళలకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. అదే విధంగా అమ్మా ఆదర్శ పాఠశాలల్లో భాగంగా పాఠశాలల్లో జరగాల్సి నటువంటి రిపేరు పనులను కూడా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్ తదితరులున్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

*చౌటుప్పల్, మే 29 (ప్రభాతవార్త*




చౌటుప్పల్‌లోని పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్లను బుధవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆవిష్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ అధ్యక్షులు సందగళ్ల నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్‌గౌడ్, కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, తాడూరి పరమేష్, తోర్పునూరి నర్సింహా, బొబ్బిళ్ల రాజేందర్, కాసుల వెంకటేశం, దేప రాజు, చెర్కు లింగస్వామి, వర్కాల రవి, ఎర్రోజు యజ్ఞమాచారి, సిలివేరు శ్రీశైలం, మును కుంట్ల శేఖర్, చెవ్వగోని మహేష్, పబ్బు శ్రీకాంత్, నందగిరి సాయి, ఆలయ ప్రధాన అర్చకులు పెద ్ద సుధాకర్‌శర్మ, క్రిష్ణ కిషోర్ తదితరులున్నారు.

## అడ్మిషన్ల పేరా దోపిడికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

*చౌటుప్పల్, మే 29 (ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టాను రాజ్యంగా అడ్మిషన్ల పేరా పేద విద్యార్థుల నుంచి దోపిడికి పాల్పడుతూ ఉన్నత విద్యకు దూరం చేసే ప్రయత్నం సాగుతుందని, ఇష్టానురాజ్యంగా జరుగుతున్న అడ్మిషన్లను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ బిజెవైఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా అనుమతులు లేకుండా ఇష్టానురాజ్యంగా ప్రైవేటు పాఠశాలలను ఏర్పాటు చేసి పేదలను మోసగిస్తున్న పాఠశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీగౌడ్, దిండు భాస్కర్, చింతకింది కిషోర్, వినయ్‌రెడ్డి, అంతటి నరేష్, సందగళ్ల కిరణ్, శివ సాయి, సాయి గణేష్, సాయి అంకిత్, బడుగు భరత్, చింతకింది సంపత్ తదితరులున్నారు.



## రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు

*హాలియా, (ప్రభాతవార్త, మే 29:*

అనుముల మండల వ్యవసాయా శాఖ కార్యాలయంలో పచ్చిరొట్ట ఎరువు లకు సంబంధించి జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని డివిజన్ అధికారి సందీప్‌కుమార్, మండల వ్యవసాయాధికారి సరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుముల మండలానికి 196.5 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు వచ్చాయని, జీలుగు విత్తనాలు కావాల్సిన రైతులు వ్యవసాయ శాఖ ద్వారా పర్మిట్ తీసుకొని పీఏసీఎస్ కొత్తపల్లి, ఎన్‌డీసీఎమ్ అనుములలో ఒక బస్తాకు రైతు వాటా 1116 రూపాయలు చెల్లించి తీసుకోవాలన్నారు. అదే విధంగా పత్తి, కంది విత్తనాలు కూడా డీలర్స్ వద్ద అందుబాటులో ఉన్నాయని వాటికి సబ్సిడీ లేదని తెలిపారు.

## చేతిపంపుకు మరమ్మతులు చేయించిన మున్సిపాలిటీ కౌన్సిలర్ వర్ర వెంకట్‌రెడ్డి

*హాలియా, (ప్రభాతవార్త, మే 29:*



హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు జగ్జీవన్‌రావు నగర్(పాత పశువుల సంత) బజార్‌లో చేతిపంపు రిపేర్ కావడంతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని స్థానిక కౌన్సిలర్, జిల్లా మున్సిపాల్ కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి మరమ్మతులను చేయించారు. స్థానిక మున్సిపాలిటీ వాటర్ సిబ్బందితో కలిసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలనీ వాసులకు బోరింగ్‌ను మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు.

## నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య

*నిడమనూరు, మే 29, (ప్రభాతవార్త:*





గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిడమనూరు మండలం వెంగన్నగూడెం గ్రామ శివారులోని పాత ఆయిల్ మిల్లు వద్ద గల పాత గోదాంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి 5 అడుగుల ఎత్తు, నలుపు రంగు, కుడి చేతికి స్టీల్ కలిగిన వ్యక్తి సుమారు గత మూడు రోజుల క్రితం గోదాంలో గల పత్తి తూకంకు వాడే స్టాండ్‌కి తాడుతో ఉరి వేసుకొని వేలాడుతూ మృతి చెందాడు. అక్కడ పని చేసే గుర్ఖాకుల్ బహుదూర్ మూడు నాలుగు రోజులకోసారి గేదెలకు గోదాంలో గల గడ్డిని తేవడానికి వెళ్లగా దుర్వాసన వస్తుండడంతో అక్కడ ఉన్న మృతదేహాన్ని చూసి సమాచారం అందజేశారు. ఈ మేరకు హాలియా సీఐ, ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వ్యక్తికి సంబంధించిన వివరాల కోసం ఎస్ఐ 8712670195, సీఐ 8712670152 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## రైలు కిందపడి యువకుని ఆత్మహత్య

### -అనుమానాలు వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

*మిర్యాలగూడ, మే 29 (ప్రభాతవార్త*



రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మిర్యాల గూడ రైల్వే స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం కాలనీకి చెందిన తన్నీరు వెంకన్న- వెంకటమ్మల మూడవ కుమారుడైన తన్నీరు సాయికుమార్(22)గా గుర్తించినట్లు రైల్వే ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా సాయికుమార్ అదే కాలనీకి చెందిన ఓ బాలికను మూడేళ్లుగా ప్రేమిస్తున్నానని వెంటబడడతో పాటు ఈనెల 28న బాలిక ఇంటికి వెళ్లి ఘర్షణకు దిగాడు.ఈ విషయమై బాలిక కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిన సాయికుమార్ రైల్వే స్టేషన్‌కు వెళ్లి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని, తన చావుకు శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్‌లే కారణమంటూ వారి వేధింపుల వల్లనే ఆత్మహత్య చేసుకున్నట్లు తన వాట్సాఫ్ స్టేట్స్‌లో ఉంచి రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.



**వేధింపులతోనే తన కుమారుడు మృతి..**

తన కుమారుడి మృతికి సోమగాని శ్రీనివాస్, మీసాల శ్రీనివాస్‌లే కారణమని, వారి వేధింపులతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు సాయికుమార్ తల్లిదండ్రులు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెంకన్న- వెంకటమ్మలు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగార్జున తెలిపారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు

*గొల్లపల్లి,(ప్రభాతవార్త :*

ఫర్టిలైజర్ షాపుల యజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎవో కరుణ,ఎస్సై చిర్ర సతీష్ పేర్కొన్నారు.జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.వారు మాట్లాడుతూ రికార్డులను సక్రమంగా మెయింటెన్ చేయాలని,రైతులు కొన్న విత్తనాలు,ఎరువులు రశీదులు అందించాలన్నారు.నకిలీ ఎరువులు విత్తనాలు విక్రయించవద్దని సూచించారు.ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మకాలకు పాల్పడితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రైతులు విత్తనాల కొనుగోలులో మోసపోవద్దని ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే సమాచారం అందించాలన్నారు.వారి వెంట సిబ్బంది ఉన్నారు.

# నలుగురినీ కలుపుతున్న నడక

## పాలక వర్గం మరిన్ని సదుపాయాలు కల్పించాలి

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*

ఆరోగ్యమే మహాభాగ్యమని అందరికీ తెలుసు అయితే ఆరోగ్యాన్ని కాపాడు కోడానికి నడక అనేది ఎంతో ప్రాముఖ్యత కలిగినది. మానవ జీవనశైలిలో మరే విధమైన మార్పులు చేయలేకపోయినా ఉదయాన్నే కొంత సమయం ఆహ్లాదకరమైన వాతావరణంలో శరీరం అంతా ఉత్తేజితమయ్యేలా నడక (వాకింగ్ ) చేయడం మంచిదని వైద్యులు కూడా సూచిస్తున్నారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన పెరగడంతో ప్రతి నిత్యం ఉదయం సాయంత్రం వందల మంది తమ తమ ఆరోగ్య రక్షణ కొరకు కామినేని రోడ్డుపై వాకింగ్ చేస్తున్నారు. గతంలోనే వాకింగ్ కోసం డాక్ బంగ్లా ఆవరణను ఉపగించుకోవచ్చని తెలిపినప్పటికీ దాని నిర్వహణను సరిగా చేయక పోవడంతో రోడ్డుపైనే వాకింగ్ చేస్తున్నారు. జాతీయ రహదారి కావడంతో వాకింగ్ చేసినంతసేపు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని నడుస్తున్నారు. అంతేకాకుండా అదే దారిలో మహిళలు కూడా వాకింగ్ చేస్తుండడంతో కొంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి కాబట్టి అధికారులు కొంత చొరవ తీసుకుని గ్రామంలో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయాలని , మహిళలకు ప్రత్యేక ఏర్పాటు ఉంటేనే వారు తెల్లవారుఝామున ఎటువంటి భయం లేకుండా వాకింగ్ మరియు వ్యాయామాలు చేసుకోగలరని పట్టణ కేంద్రాని కి చెందిన బోడ వెంకన్న మరియు వాకర్స్ కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా కుల మత ప్రాంత భేదాలు లేకుండా నలుగురు కలుసుకుని తమ కష్టసుఖాలను పంచు కునేందుకు తోడుగా ఉంటున్నారు. వివిధ రంగాలకు చెందిన వారు



అయినప్పటికీ ఒకరొకొకరు అన్నట్లుగా వారి మధ్య స్నేహబంధాలు ఏర్పడుతున్నాయి. వారి వారి జీవితాలలో ఆనందక్షణాలను పంచుకోడానికి కుటుంబ సభ్యులే కాకుండా జట్టుగా వాకింగ్ చేస్తున్న వారు కూడా కుటుంబం లాగ ఆనందాన్ని పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ఇదే క్రమంలో ప్రముఖ పాత్రికేయులు ప్రజ్ఞాపురం ౦ శివశంకర్‌కు వారి జట్టు సభ్యులు ఆయన వివాహ వార్షికోత్సవం సందర్భంగా అక్కడే ఉన్న చెట్లనుండి పూలు కోసి పుష్పగుచ్ఛంలా చేసి అభినందనలు తెలిపారు. ఎన్నో డబ్బులు ఖర్చుపెట్టి వేడుకలు చేసినా కలగని ఆనందం ఈ విధంగా తెలిపిన అభినంద నలకు కలిగిందని, ఇది ఒక ఆరోగ్య కుటుంబమని శివశంకర్ అన్నారు. అభినందనలు తెలిపిన వారిలో ఆర్ఎంపి మార్క నారాయణ, వడ్డెగోని నర్సింహ్మా, కాశి లక్ష్మణ్, శేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేముల నర్సింహ్మా, బోయపల్లి శ్రీను, జాల సైదులు, తొలుసూరి నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*నడిగూడెం,మే29,ప్రభాతవార్త :*



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2009 -2010 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయుల విద్యాబోధన తోనే ఉన్నత స్థాయికి ఎదిగామన్నారు. మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడడం పట్ల గురువులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. చదువు భోధించిన గురువులు అయిన చాంప్ల నాయక్, ఎస్.ఎన్.మూర్తి, రజిని, కాంబాటి కోటయ్య, శ్రీనివాసాచారిని పట్టు శాలువాలతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు స్వప్న, మౌనిక, ఝాన్సీ, మనీషా, రజిత, సునీత, శృతి, నాగశ్రీ, సంధ్య, రోజా, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సలహా సర్వీసులను ఉపయోగించుకోవాలి

*నడిగూడెం,మే29,ప్రభాతవార్త :*

మండలంలోని కరివిరాల, రామచంద్రాపురం, సిరిపురం గ్రామాలలో ఉచిత న్యాయ సలహా సర్వీసులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సీఎస్ఈ సెంటర్ నిర్వహకులు మేకల నాగరాజు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సీఎస్ఈ సెంటర్ ద్వారా ఉచిత న్యాయ సలహా సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ, భూ, భార్యభర్తల తగాదాలు, రెవెన్యూ విషయాలు, బాల్యవివాహాలు, లింగిక వేధింపులు, అవినీతికి సంబంధించిన విషయాల్లో సమస్యలు ఏర్పడితే సీఎస్ఈ సెంటర్‌లో వీఎల్ఈకు ఫిర్యాదు దారుడు పేరు మీద సమస్యలను రిజిస్టర్ చేస్తే లాయర్ ద్వారా అపాయింట్‌మెంట్ ఇప్పించి సమస్యకు ఉచిత న్యాయ సలహా అందజేస్తారని అన్నారు. దీంతో గ్రామాల్లోని ప్రజలకు ప్రతి సమస్యపై అవగాహన, ఆర్థికంగా నష్టపోకుండా కేసులపై అవగాహన ఉంటుందని అన్నారు. సమస్యలను తొందరగా పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ప్రజలు ఈ సర్వీసులను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ సెంటర్ వీఎల్ఈ, గోపి, అశోక్‌రెడ్డి, యమునా, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## గోవులను అక్రమంగా తరలించిన వారిపై మృతికి కారుకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

*కోదాడ ప్రభాతవార్త:*

గోవులను అక్రమంగా తరలించిన వారిపై, అదేవిధంగా వాటి మృతికి కారుకులైన అధికారులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి యాద సురేష్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంగళవారం మఠంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్రా నుండి అక్రమంగా తరలిస్తున్న గోవుల కంటైనర్‌ను చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించగా రోజంతా వాటిని వదిలిపెట్టకుండా, ఆహారం, నీళ్లు ఇవ్వకుండా కంటైనర్‌లోనే ఉంచడంతో బుధవారం 25 గోవులు మృత్యువాత పడ్డాయి అన్నారు. గోవులను అక్రమంగా రవాణా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించి గోవుల మరణానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## మునగాలలో జీలుగుల పంపిణీ

*మునగాల ప్రభాతవార్త:*

మునగాల మండల కేంద్రంలో జీలుగులు పంపిణీ చేసినట్లు ఏవో అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునగాల వచ్చిన జీలుగులను బుధవారం పంపిణీ చేశామన్నారు. రైతులు ఆధార్ పాస్ పుస్తకం జిరాక్స్ ఆన్లైన్‌లో చేసి ఏఈఓల ఆధ్వర్యంలో సొసైటీ నుండి పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఉప్పలయ్య, ముస్తఫా సొసైటీ సీఈఓ రాజుల బసవయ్య పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు మాయం

*మునగాల ప్రభాతవార్త:*

తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు మాయమైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మునగాల మండలంలో కుల ఆదాయ ధ్రువీకరణ పొందేందుకు విద్యార్థులు కార్యాలయంలో చేసుకున్న దరఖాస్తులు కంప్యూటర్ ఆపరేటర్ వద్ద మాయం కావడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై సంబంధిత అధికారుల దృష్టికి పోయినప్పటికీ తిరిగి అప్లై చేసుకో చేసేది ఏమీ లేదంటూ సమాధానం ఇస్తున్నారు. ఇదిలా ఉంటే కంప్యూటర్ ఆపరేటర్ అందుబాటులో ఉండకపోవడంతో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆపరేటర్లను బతిమిలి ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుల ధ్రువీకరణ పత్రంలో పుట్టిన తేదీ పొందుపర్చకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ధ్రువీకరణ పత్రాల జారీలో చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో నాభిశిల ద్వితీయ వార్షికోత్సవం

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*



మండలంలోని మాధవ యడవెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సూర్యనగర్ గ్రామంలో నాభి శిల (బొడ్రాయి) ద్వితీయ వార్షికోత్సవం అర్చకులు డా॥ఉత్తరపల్లి నరసింహ్మా చార్యులు, మణికంఠాచార్యుల మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ, నాభిశి మూల మంత్రాలు, అభిషేకములు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు గట్టోజు విక్రమ్ శర్మ, కోశ్వర్ శర్మ, నరేష్ శర్మ, గ్రామస్థులు బరవెల్లి శేఖర్ రెడ్డి, పైళ్ళ నర్సిరెడ్డి దంపతులు, పైళ్ళ మహేందర్ రెడ్డి, భాషబోయిన కిరణ్, అశోక్, లింగయ్య, బీరవెల్లి నాగిరెడ్డి, యాళ్ళ భూపతి రెడ్డి, యాళ్ళ వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, యాళ్ళ నీలమ్మ, పైళ్ళ మోహన్ రెడ్డి, చేతరాశి సత్తయ్య, ప్రజ్ఞాపురం రాజు, కుమ్మరికుంట్ల శంకరయ్య, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ఛాంపియన్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంటు

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*

నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 31న ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు జెనిగె కనకయ్య తెలిపారు. పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోటీలలో క్రికెట్ ప్రియులు పాల్గొనాలని కోరారు. టోర్నమెంటులో విజేతలకు పార్టీ సీనియర్ నాయకులు బండ సాగర్ రెడ్డి మొదటి బహుమతి 10,116/-, రెండవ బహుమతి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి 5,116/-లు అందజేయనున్నారని, ట్రోఫీలను మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, జెనిగ కనకయ్యలు అందజేస్తున్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించారంటూ రాస్తారోకో

*నడిగూడెం,మే29,ప్రభాతవార్త :*



చాకిరాల గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వం కేటాయించిన గిద్దంగుల భూమిని రామాపురం గ్రామానికి చెందిన పలువురు ఆక్రమించుకుని సేద్యం చేసుకుంటున్నందున న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం రహదారిపై రాస్తారోకో చేశారు. నాలుగు దశాబ్దాలుగా భూమిని అక్రమంగా ఆక్రమించుకుని సేద్యం చేసుకుంటున్నారని అన్నారు. ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు ఎం.మోషయ్య మాట్లాడుతూ ... దళితులకు సదరు భూమిని ప్రభుత్వం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆక్రమణదారులను చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.యేసుబాబు, యాపాకుల వీరస్వామి, శ్రీను, ఫిరోజ్, రాజేష్, పుల్లయ్య, శివ, నర్సింహ రావు, తదితరులు పాల్గొన్నారు.




# అంగన్‌వాడీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

-చిన్నారులు,గర్భిణుల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వండి..

-ఇంటింటి సర్వే సక్రమంగా నిర్వహించండి..

-సీడీపీఓలు,సూపర్‌వైజర్లు విధులపట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ పమేలా సత్పతి..



**తిమ్మాపూర్,ప్రభాతవార్త:** జిల్లాలోని సీడీపీఓలు,అంగన్‌వాడీ సూపర్ వైజర్లు అత్యుత్తమ సేవలందిస్తూ అంగన్వవాడీ కేంద్రాలను అదర్శంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. భాద్యాతా యుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎల్‌యండీ కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలోజిల్లాలోని సీడీపీఓలు, ఏసీడీపీలు, సూపర్‌వైజర్లు ఎంపిక సిబ్బందికి చేసిన అంగన్వవాడీ టీచర్లు,పోషణ అభియాన్ సిబ్బందికి ప్రీస్కూల్ (ఎన్సిఎఫ్ఎఫ్ఎస్) పై బుధ వారం ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ముక్య అతిధిగా హజరై మాట్లాడారు. అంగన్వడీ కేంద్రాల బలోపేతంపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. చిన్నారులకు ఆటపాటలతో నాన్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. టీచర్లు తల్లులతో తరుచూ మాట్లాడుతూ చిన్నారుల యోగా క్షేమాలు తెలుసుకోవాలన్నారు. తద్వారా అంగన్వాడీ కేంద్రాలపై మంచి అభిప్రాయం కలుగుతుందని తెలిపారు. సీడీపీఓలు, సూపర్వజర్లు పనితీరు మరింత మెరుగుపడాలన్నారు.నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.విధుల నిర్వహణపై దృష్టి సారించాలని, బాద్యతా యుతంగా పని చేయాలని పేర్కొన్నారు. చిన్నారులు, గర్భిణీలు,,కిశోర బాలికల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేయాలని తెలిపారు. చిన్నారుల హాజరు శాతం పెంచటానికి కష్టపడి పని చేయాలన సూచించారు. అంగన్వాడీల పనితీరు బాగుంటేనే ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరుగు తుందని తెలిపారు..విద్యార్థులు చది వేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారని తెలిపారు. అంగన్వాడీల్లో విద్య పూర్తికాగానే చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా టీచర్లు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ సర్వే చేయాలి..ఇంటింటా కుటుంబ సర్వేను తప్పుడు లేకుండాచేయాలని కలెక్టర్ సూచించారు.తద్వారా చిన్నారులు, గర్భిణుల వివరాలు తెలుస్తాయని తెలిపారు. గర్భిణీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంచి వైద్యం అందించేఅవకాశం ఉందని తెలిపారు. అంగన్వాడీల్లో బడి బాట కార్యక్రమం తప్పనిసరి నిర్వహించాలని తెలిపారు.ఇంటింటికి తిరిగి తల్లి దండ్రులతో మాట్లాడి చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించేలా చూడాలన్నారు. వారం,వారం సీడీ పీఓలు, అంగన్వాడీ టీచర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పనితీరును తెలుసుకోవాలని తెలిపారు. అంగన్వాడీల్లో హాజరు శాతం పేరిగేలా జిల్లా సమాఖ్య ప్రతినిదులతో సమావేశం నిర్వ హించాలని సూచించారు. జిల్లాలోని 201 అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ఏదైనా అవసరం ఉంటే పరిశీలించి చెప్పాలని సిబ్బందిని ఆదేశించారు.పక్కాగా వివరాలు చెపితే నిధులు మంజూరు చేస్తానని వెల్లడించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమీటీల ద్వారా అంగన్వాడీ లను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అంగన్వాడీ ల బలోపేతంతోనే మంచి ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడీపీఓలు, సవిత, తిరుమల, సౌందర్య, లక్ష్మణ్, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ జయశ్రీ, నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీరయ్య పట్నాలలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సాంబయ్యపల్లి, కాట్నపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న బీరయ్య పట్నాలలో స్థానిక ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. చొప్పదండి యాదవ కులస్తుల ఇలవేల్పు అయిన బీరయ్య పట్నాలను ఆ గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నారు. తొమ్మిది రోజులు నిర్వహించే ఈ పట్నాలలో తాగునీటి వసతి లేకపోవడాన్ని గమనించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లిసత్యం, ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్‌ను నీటి సదుపాయం కల్పించాలని కోరడంతో వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సాంబయ్యపల్లి, కాట్నపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న బీరయ్య పట్నాలలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## ఇసుక అక్రమ రవాణా అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలం

నాల్గు వేలు చెల్లిస్తే కాని అందని ఇసుక

టీపీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమయిందని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ఆరోపించారు. సామాన్యులు నాల్గువేలు చెల్లిస్తే కాని ట్రాక్టర్ ఇసుక అందని పరిస్థితి లేదన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో సమయపాలన పాటించని తహసీల్దార్ పనితీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యాలయం ఎదుట విలేకరుల సమావేశం నిర్వహించారు. ఒక పనిపై కార్యాలయానికి వచ్చిన తనకే ఉదయం 11-30 గంటలు కావస్తున్న తహసీల్దార్ అందుబాటులో లేరని, నిత్యం పనికై వచ్చిన సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తహసీల్దార్ అందుబాటులో లేక నిత్యం ప్రజలు వెనుదిరిగిపోవల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వంపై ఉన్న ప్రేమతో జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా పనిచేస్తున్నారని మండి పడ్డారు. ఎన్నికల పేరిట అధికారులు బదిలీ చేస్తే వచ్చాం అన్న ధోరణిలో అధికారులు పనిచేస్తున్నారని అది మంచి పద్దతి కాదన్నారు. పంట నష్టం సర్వే, అధిక తూకం పేరిట రైతులకు క్వింటాల్‌కు 5 కిలోల ధాన్యం మోసం చేసిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరించారని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం రైస్‌మిల్లర్లతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. అధిక తూకం పేరిట రైతులను మోసం చేసిన డబ్బులు లెక్కలతో సహా వారికి చెల్లించాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం ఒక వైపు గృహాఅవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతుండగా ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా జరుగుతుందన్నారు. నాల్గు వేలు చెల్లిస్తే కాని ఇసుక అందడంలేదన్నారు. పోలీసుల కళ్ల ఎదుట వేములవాడ వాగు నుండి నిత్యం వందల ట్రాక్టర్ల ఇసుక తరులుతున్న పోలీస్ మరియు జిల్లా రెవెన్యూ యంత్రాంగం నియత్రించే పరిస్థితిలో లేదన్నారు. పీడీఎస్ బియ్యం పేరిట పోలీసులు ప్రతి నెల వేల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైన జిల్లా అధికార యంత్రాంగం ఇసుక అక్రమ రవాణాను నియంత్రించి సామాన్యునికి అందుబాటులో ఇసుక ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అధికారుల పనితీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

## విత్తన కొనుగోలులో రైతులు జాగ్రత్త వహించాలి

**చొప్పదండి ప్రభాతవార్త:**



రైతులు విత్తన కొనుగోలులో పలు జాగ్రత్తలను వహించాలని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ పలు గ్రామాల విస్తరణ అధికారులు అన్నారు. ఈ మేరకు మండల పరిదిలోని రాగంపేట, చొప్పదండి, భూపాలపట్నం, కోనేరుపల్లి, మంగళపల్లి గ్రామాలలో రైతులకు విత్తనాల కొనుగోలుపై నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రైతు విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత తప్పకుండా రశీదును పొంది, విత్తనాల ప్యాకెటును రశీదును భద్రపర్చుకోవాలని సూచించారు.విత్తనాలు గుర్తింపు ఉన్న దుకాణాలలో మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఫలితాలలో బీజేపీ బీఆర్ఎస్ అడ్రస్సుల గల్లంతు

- కరీంనగర్ ఎంపిగా వెలిచాల రాజేందర్‌రావు గెలుపు ఖాయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ వైస్ చైర్మెన్ వెన్న రాజమల్లయ్య



**చొప్పదండి ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని బిజేపి బిఆర్ఎస్ పార్టీల అడ్రస్సులు ఈ ఎన్నికల ఫలితాలతో గల్లంతు అవ్వడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ వైస్ చైర్మెన్‌వెన్న రాజమల్లయ్య అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బిజేపి పై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ మన రాష్ట్రంలో పూర్తి స్థాయిలో గల్లంతు కావడం ఖాయమైందని అన్నారు.మేనిఫెస్టో లేని పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. జూన్ 4న ప్రకటించే కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో కరీంనగర్‌పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు లక్షకుపైగా మేజార్టీతో గెలుస్తున్నారని అన్నారు. రాష్ట్ర బిసి సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాయకత్వంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని శాసన సభ్యులు ఇంచార్జీలు సమిష్టిగా కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో ప్రజల్లో కాంగ్రెస్ పైవిశ్వాసం పెరిగిందని అన్నారు. గత 10 సంవత్సరాలలో బిజేపి పార్టీ దేశానికి, బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని వారి విద్వాంస పాలనకు వ్యతిరేఖంగా తీర్పు రాబోతుందని అన్నారు. భారత్ జోడో యాత్ర భారత్ జోడో న్యాయ యాత్ర చేసిన రాహుల్ గాందీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు.

## ఎల్లమ్మ తల్లి దివేనలతో ప్రజలకు మంచి జరగాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి హన్మాండ్లు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** శ్రీ రేణుకామాత ఎల్లమ్మ తల్లి దివేనలతో ప్రజలకు మంచి జరుగాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో జరిగిన ఎల్లమ్మ సిద్దోగ వేడుకలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. సిద్దోగ వేడుకలలో పాల్గొన్న అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మల్లుగారి నర్సాగౌడ్, సింగారపు బాలగౌడ్, పాపగారి యాదగిరిగౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన



**మునుగోడు,29మే,ప్రభాతవార్త :** వానాకాలం సీజన్‌లో విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సింగారం, చల్మెడ గ్రామాలలో బుధవారం రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుదగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులు ఒకే కంపెనీకి సంబందించిన విత్తనాలపై ఆధారపడకుండా వివిద కంపెనీలకు సంబందించిన అనేక రకాలైన బీటి పత్తి విత్తనాలు వాడాలని సూచించారు. లైసెన్స్ కలిగిన డీలర్లవద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని గ్రామాలలో లూజుగా ఉన్న ప్యాకెట్‌ల ద్వారా ఎవరైనా అమ్మినా అట్టి విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు. తప్పనిసరిగా బిల్లును ,ప్యాకెట్‌లను పంట అయిపోయే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. అదేవిదంగా వర్షపాతం 65 ఎంఎం నమోదు అయిన తరువాత విత్తనాలు వేసుకున్నట్లయితే మొలక శాతం మంచిగా రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నరసింహ, యాదగిరి, వాహిద్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఓరుగంటి నరసమ్మ మృతి బాధాకరం

...కంకణాల వెంకట్‌రెడ్డి

**చింతపల్లి,29మే,ప్రభాతవార్త :**



చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి యాదయ్య మాతృమూర్తి ఓరుగంటి నర్సమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మల్లేష్,సిమర్ల కృష్ణ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**చండూరు రూరల్,29మే,ప్రభాతవార్త :**



మండలంలోని సిర్దెపల్లి గ్రామంలో బుధవారం భూతరాజు నాగార్జున ఆధ్వర్యంలో రైతులకు పత్తి విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి విత్తనాలు లైసెన్స్ కలిగిన షాపులలోనే విక్రయించాలని రైతులకు సూచించారు. రసీదును పంట చివరి దశవరకు భద్ర ్పరుచు కోవాలని అన్నారు. పచ్చిరొట్టె,జీలుగ విత్తనాలు సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు భూమిలో కలియదున్నడం వల్ల కలిగి లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కటిక శ్రీనివాసరెడ్డి, కామశెట్టి ఆంజనేయులు, బొల్లం బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఓదెల, ప్రభాత వార్త:** రేణుక దేవి బోనాల మహోత్సవంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు బోనమెత్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఓదెల మండల కేంద్రంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా పంబలవారు జమటకం చప్పుళ్ళతో అదే విధంగా అమ్మవారి దర్శనం కోసం రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు ఎత్తుకోని ఎల్లమ్మ గుడికి చేరుకోని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్‌పిటిసి గోపగోని సారయ్య గౌడ్ లు హాజరై రేణుక ఎల్లమ్మ బోనం ఎత్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ



సందర్భంగా గౌడ కుల సభ్యులు, అధ్యక్షులు ఎమ్మెల్యే కు ఘనంగా సన్మానం చేశారు. అదే విధంగా గుంపుల గ్రామంలో బుధవారం రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రేణుక ఎల్లమ్మ చాలా మహిమగల దేవత అని ఆ తల్లి చూపులు అందరి మీద ఉండి వర్షాలు పుష్కలంగా పడి రైతులు, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండే విధంగా, అదే విధంగా గీతా కార్మికుల ఆరోగ్య దైవమైన అమ్మవారు గీతా కార్మికుల కుటుంబాలను, వారి పిల్లలను ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మాజీ జడ్‌పిటిసి గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసిలు బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, తిప్పారపు శారద సంపత్, గౌడ సంఘం అధ్యక్షులు పచిమట్ల శ్రీనివాస్ గౌడ్, ఆలయ చైర్మన్ ఐలి స్వామి గౌడ్, సంఘం సభ్యులు ఓల్లాల శంకరయ్య, మార్క సదానందం, మాచర్ల కొమురయ్య, మార్గ సతీష్, బండారి కుమార్, భూసారపు కనకయ్య, నాగపురి రవి, చింతం కుమార్ స్వామి, శ్రీపతి శ్రీనివాస్ గౌడ్, గుంపుల గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు, సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ బిఆర్ఎస్‌కు సంబంధం లేదు

**మానకొండూర్, ప్రభాతవార్త :** ఫోన్ ట్యాపింగ్‌కు బిఆర్ఎస్ పార్టీకి సంబంధం లేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు అన్నారు. బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై తక్కువ కాలంలోనే ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద స్కాం, లిక్కర్ స్కాం నుండి ప్రజలను దారి మళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ పేరుతో కొత్త నాటకం ఆడుతుందన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపొందగానే రాజకీయ కక్షలు మండలంలో మొదలయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో జాప్యం చేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ డ్రామా ఆడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నేతలకు జివిఆర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, అనిల్, శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందజేత

**చింతపల్లి,29మే,ప్రభాతవార్త :**



చింతపల్లి మండలం సాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన పగడాల పెద్దమ్మ ఉపాధి హామి పని దగ్గర అకస్మాత్తుగా కింద పడటంతో ఆమె కాలు ఫ్రాక్చర్ అయి హైద్రాబాద్ నవీణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి బుధవారం హాస్పిటల్‌లో ఆమెను పరామర్శించి,వైద్య ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. పెద్దమ్మ త్వరగా కోలుకోవాలని, భగవంతుని ఆశిస్సులు ఉంటాయని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు మాచర్ల శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలలో జూన్ 12 వరకు పనులు పూర్తి చేయాలి

..డిఈవో భిక్షపతి



**చింతపల్లి,29మే,ప్రభాతవార్త :** అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపికైన పాఠశాలల్లో త్వరిత గతిన వసుతుల కల్పన పనులు పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అధికారులను ఆదేశించారు. జూన్ 12 వరకు ఎంపిక చేసిన అన్ని పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి చేసి ప్రారంభించాలని ఆయన సూచించారు. చింతపల్లి మండలంలో బుధవారం డిఈవో పర్యటించారు. కుర్మేడు , వింజమూర్ గ్రామాలకు ఎంపికైన అమ్మ ఆదర్శ పాఠశాలను పంచాయతీరాజ్ ,ఇంజనీరింగ్ మండల అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఏక రూపదుస్తుల యూనిట్లను పరిశీలించి మాట్లాడారు. పాఠశాల భవనాన్ని పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. జూన్ 12 వ తేదీ వరకు ఎంపిక చేసిన అన్ని పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి చేసి ప్రారంభించాలని అన్నారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని తెలిపారు. మండలంలో ప్రభుత్వ ఆదేశానుసారం ఎంపిక చేసిన అన్ని ఆదర్శ పాఠశాలల భవనాలలో విద్యార్థులకు అనుగుణంగా వసతుల కల్పన పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట ఎంపిడివో సుజాత, ఎంఈవో గురువారావు, పంచాయతీ రాజ్ ఈఈ జీవన్‌సింగ్, ఎపియం విజయలక్ష్మి, మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆలయాలు... ప్రశాంతతకు నిలయాలు

## ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, మే 29, ప్రభాతవార్త:**

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు అని, దైవభక్తి కలిగి ఉంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతా రామాంజనేయ సహిత అంబికా జగదీశ్వరస్వామి (శివపార్వతులు) ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించి, అనంతరం కల్యాణ మహోత్సవం వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆలయ కమిటి సభ్యులు పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం భగవంతుడిని స్మరించడంతో ప్రతి ఒక్కరి జీవనం సుఖసంతోషాలతో వర్ధిలుతుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు పున్న కైలాష్, ఎంపిటిసి



సభ్యురాలు ఉప్పరబోయిన అంజమ్మస్వామి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు గుడిపాటి లక్ష్మినరసింహ, గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ ఆవుల రమేష్, సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు రుద్రారపు శ్రీను, మామిడి నగేష్, రుద్రారపు లక్ష్మణ్, మెట్టు అశోక్, అవుల సురేందర్, వలిగొండ సత్యనారాయణ, ఈరమల్ల దయాకర్, కొత్తనాగరాజు, పాలకూరి వెంకటేష్, సత్యనారాయణరెడ్డి, వెంకటరమణ, మామిడి ప్రశాంత్, చిలివేరుకృష్ణ, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

**చిట్యాల రూరల్, మే 29, ప్రభాతవార్త:**

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ సహిత అంబికా జగదీశ్వరాలయం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరుపుకుంటున్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం అంబికా జగదీశ్వరస్వామి (శివపార్వతులు) ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ముందు ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో అలంకరించి, ఎదుర్కొలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన మండపంలో పురోహితులు గంటల సాయినాథ్, బోగ మహేష్‌లు మంత్రోచ్చారణలు, భక్తుల శివనామస్మరణ మధ్య సంప్రదాయబద్ధంగా శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కనులారా జరిపించారు. జిలకర్రబెల్లం, మాంగళ్యధారణ వంటి పలు కల్యాణ ఘట్టాలను కనులారా వీక్షించిన భక్తజనం తన్మయత్వం చెందారు. దేవాలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. పలువురు భక్తులు స్వామి, అమ్మవార్లకు ఒడి బియ్యం పోసి, పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కట్నకానుకలు చెల్లించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటి భక్త బృందం ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతార్పణ చేశారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల క్రయ విక్రయాలు చేపడితే పిడియాక్ట్ తప్పదు

**నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త**

రైతులకు ఎవరైనా డీలర్లు నకిల విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల క్రయ విక్రయాలు చేపట్టినట్లు సమాచారం అందితే వారిపై పిడి యాక్టు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.బుధవారం స్థానిక రైతు వేదిక భవనంలో నకిలీ విత్తనాల నిర్మూలన పై వ్యవసాయ మరియు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మండలం లోని అధీకృత వ్యవసాయ డలర్లు అందరికీ అవాగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నకిరేకల్ వ్యవసాయ సహాయ చాలకులు రామా రావు నాయక్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు.డీలర్లు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల క్రయవిక్రయాల్లో తప్పనిసరిగా పాటించ వలసిన నియమనిబంధనలు, తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులు సూచించారు.వాటిని పాటించని ఎడల చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. లైసెన్సు ఏలకుండా వ్యాఆపారం చేయరాదని, ఎరువుల అమ్మకాలను ఎప్పటికప్పుడు పిఓఎస్ మిషన్లో ఆన్లైన్ ద్వారా నిర్వహించాలని తగిన రికార్డులను కూడా తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై గిరి ప్రసాద్ పాల్గొన్నారు.



## మంద దేవయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**కేతేపల్లి, మే 29, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామంలో కీ.శే. మంద దేవయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నుండి మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె. అమిర్, మండల యూత్ కాంగ్రెస్ లీడర్ జడ ప్రవీణ్ యాదవ్, రావుల వెంకటేష్ యాదవ్, ఆర్థిక సాయంగా 50కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఉద్యమనాయకులు కత్తుల వీరన్న పాల్గొనడం జరిగింది.

## గెస్ట్ లెక్చరర్లను ఆటో రెనివల్ చేయండి

**నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త**



జూన్ 1 నుండి ప్రభుత్వ కళాశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అదే రోజున అతిథి ఉపాధ్యాయులను ఆటో రెనివల్ చేయాలని నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అతిథి అధ్యాపకులు నడింపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని 405 కళాశాలల్లో 10 సంవత్సరాలుగా పని చేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్లను ఇంటర్ కళాశాలలు ప్రారంభమయ్యే రెజునే ఆటో రెనివల్ చేసి శనివారం నుండే విధుల్లోకి తీసుకోవాలని ఇంటర్ విద్యా బోర్డు అధికారులకు గెస్ట్ లెక్చరర్స్ సంఘం తరఫున ఆయన కోరారు.గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో మరియు కార్పొరేట్ ప్రైవేట్ కాలేజీల ధాటికి కుదేలై పోతున్న ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో బలోపేతానికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలని అందరే అతిథి ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.అదే విధంగా వారికి రావలసిన నాలుగు నెలల వేతనాన్ని అందించి హైకోర్టు తీర్పు ప్రకారం ఖచ్చితంగా గెస్ట్ లెక్చరర్లను విధుల్లోకి తీసుకోవాలని ఆయన కోరారు.

## గంజాయి నిందితుడు అరెస్ట్

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో నెల రోజుల క్రితం పట్టుబడి చందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి తప్పించుకున్న గంజాయి నిందితుడు రత్న విలాస్‌ను ముంబాయి చండీవాలి ప్రాంతంలో అరెస్ట్ చేసినట్లు చందుర్తి ఎస్ఐ సిహెచ్.శ్రీకాంత్ తెలిపారు. గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామానికి చెందిన రత్న విలాస్ గంజాయిని విక్రయిస్తూ పట్టుబడి ముంబైకి పారిపోయాడు. నిందితున్ని ముంబైలో పట్టుకొని బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.




## ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వినతి పత్రం అందజేత

**చిట్యాల, మే29, ప్రభాతవార్త:**



ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘం చిట్యాల మండల కమిటి ఆధ్వర్యంలో ఏపిఓకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని ఇప్పుడు నెలల తరబడి రాకపోవడం మూలంగా కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గెడిసె లక్ష్మినారాయణ, జోగు లక్ష్మయ్య, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, మే29, ప్రభాతవార్త:**



మున్సిపాలిటికి చెందిన మంగమ్మ నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం ఎమ్మెల్యేను వ్యాపార నిమిత్తం ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్థానిక నాయకులు మంగమ్మకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య, కౌన్సిలర్ జడల పూలమ్మ, స్థానిక కనకదుర్గ దేవాలయ, చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వనమా వెంకటేశ్వర్లు, ఏర్పుల పరమేష్, చిలువేరు శేఖర్, దేశపాక రాజేష్, జిట్ట బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లిలో 13వ సామాజిక తనిఖీ

**కేతేపల్లి, మే 29, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 13వ విడత సామాజిక తనిఖీ ఇన్ హౌస్ ఫోరంను మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశ సామాజిక తనిఖీ ఇన్‌హౌస్ ఫోరం అడిషనల్ డిఆర్‌డివో కె. నవీన్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. మండలంలో అన్ని గ్రామాలలో జరిగిన తనిఖీలను ఈ సమావేశంలో పరిశీలించారు. ఈ సమావేశంలో డివిఓ సిహెచ్ వేణుగోపాల్‌రావు, అంబుడ్స్‌మెన్ యండి గౌరి, యపిడిఓ బి. శ్రీనివాసరావు, క్లస్టర్ ఏపిఓ నర్సింహరావు, ఎస్‌టియం నరేందర్, ఎస్‌ఆర్‌పి కాశన్న, ఏపిఓ ఎస్ సురేందర్, ఏయం గౌతమి, ఏపిఈ యండి ఫయాజ్, ఏబి పిఆర్ సంపత్, ఈసి, టిఏలు, కో అండ్ ఏఏలు పంచాయతీ కార్యదర్శులు, ఫిల్డ్ అసిస్టెంట్లు, తనిఖీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండలో ప్రైవేట్ క్లినికులపై తెలంగాణ వైద్య మండలి సభ్యులు ఆకస్మిక తనిఖీలు



- ఎలాంటి అర్హత లేకుండా వైద్య చికిత్సలు
- 55 మంది ఆర్ఎంపీలు పీఎంపీలపై కేసుల నమోదు



**నల్లగొండ అర్బన్, మే 29, ప్రభాతవార్త :** వైద్య పరంగా ఎటువంటి విద్యార్హత లేకుండా పేద ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకొని నిలువు దోపిడి చేస్తు వచ్చి రాని వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులను గుర్తించి ఎన్ఎంసి చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తున్నట్లు తెలంగాణ వైద్య మండలి సభ్యులు డాక్టర్ జి శ్రీకాంతన వర్మ డాక్టర్ రవికుమార్. డాక్టర్ శేషుమాదవ్‌లు తెలిపారు. బుధవారం నల్లగొండలోని ఐఎంఏ హాల్లో మీడియాతో వారు మాట్లాడుతూ నల్లగొండ చందూరు మునుగోడు సూర్యాపేటలలో ఎటువంటి విద్యార్హత లేకుండా ఎంబీబీఎస్ వైద్యుల స్థాయిలో ఆర్ఎంపి, పిఎంపి అని బోర్డులు పెట్టుకొని స్థాయికి మించి, ఫరిది దాటి వైద్యం చేస్తున్న 55 మంది నకిలీ వైద్యులపై ఎన్ఎంసి చట్టం 34,54 ప్రకారం కేసులు నమోదు చేయనున్నామని వారు తెలిపారు. వీరందరు ఎటువంటి విద్యార్హత లేకుండా విచ్చలవిడిగా ఆంటిబయోటిక్, స్టేరాయిడ్ ఇంజక్షన్, కొన్ని సెంటర్లో గర్భ విచ్చిత్తి టాబ్లెట్స్ గడువు దాటిన టాబ్లెట్లు నాట్ ఫర్ సేల్ టాబ్లెట్లు విపరీతంగా వాడుతున్నారని ఆపరేషన్ థియేటర్స్, ఏర్పాటేచేసి రహస్య గర్భ విచిత్తి సంబంధిత పరికారాలతో వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇందులో తెలంగాణా వైద్య మండలి ఉపాధ్యక్షులు డా జి శ్రీనివాస్, లీగల్, ఆంటీ క్వాకరీ బృందం సభ్యులు డా॥శేషు మాధవ్, ఎఫ్ఎంజి చైర్మన్ డా॥ శ్రీకాంత్, పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా॥ నరేష్ కుమార్, ఫైనాన్స్ కమిటీ చైర్మన్ డా॥ రవి కుమార్, ఈసీ మెంబర్మెంబెర్స్ డా॥ విష్ణు, డా॥ ఇమ్రాన్ అలీ, కోపరేటివ్ సభ్యులు డా॥ రాజీవ్ నాయక్, హెచ్ఆర్డ నాయకులు డా॥ సంతోష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డా॥ పుల్లా రావు అయ్యే జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ అనిత రాణి తదితరులు పాల్గొన్నారు. తనిఖీల సమాచారం అందుకొని కొందరు ప్రథమ చికిత్స కేంద్రం ఆర్ఎంపి/ పిఎంపి నకిలీ వైద్యులు తాళం వేసి పరారు అయ్యారు.












# విత్తన కొనుగోళ్ళలో జాగ్రత్తలపై రైతులకు అవగాహన

- డీలర్ల వద్దే కొనుగోలు చేయాలి
- లూజుగా ఉన్న సంచుల్లోని విత్తనాలు కొనొద్దు
- ఎంఆర్‌పి ధర చూసుకోవాలి
- వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలి
- పంటకాలం పూర్తయ్యే వరకు బిల్లులు భద్రంగా ఉంచాలి

**చిట్యాల రూరల్, మే 29, ప్రభాతవార్త:** మరో వారం రోజుల్లోపు వానాకాలం సాగు ఆరంభం అవుతున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయం శాఖ ద్వారా జారీ చేయబడిన సీడ్ లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గరే పత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని చిట్యాల మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు సూచించారు. విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వనిపాకల, గుండ్రాంపల్లి, తాళ్ళవెల్లంల, పిట్టంపల్లి గ్రామాలల్లో వ్యవసాయం విస్తరణ అధికారులు వీణకుమారి, మోహిన్, మనీష, వికాస్‌లు రైతులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. గుండ్రాంపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగంలో పంటల సాగు విధానంలో పంట ఉత్పత్తులను అధికంగా సాధించాలంటే శ్రేష్ఠమైన విత్తనాన్ని ఎంచుకోవడం చాలా కీలకమని చెబుతున్నారు. విత్తనాన్ని ఎన్నుకునే క్రమంలో ఆయా భౌగోళిక వాతావరణ శీతోష్ణస్థితి పరిస్థితులను అనుసరించాలన్నారు. కాలనుగుణంగా వివిధ పంటలలో విత్తుకునే తగు జాగ్రత్తలతో కొనుగోలు చేయడం అనేది రైతులు తమ ప్రధాన విధిగా గుర్తించుకోవాలని చెబుతున్నారు.

**విత్తనాలు కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**



- బోల్‌గార్డ్-॥ ప్యాకెట్ ధర రూ.864 మాత్రమేనని, పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పని సరిగా రశీదు పొందాలన్నారు.
- విత్తనాలతో ఉన్న సంచులు సరైన సీలుతో, ధృవీకరణ పత్రంతో ఉన్న వాటినే కొనుగోలు చేయాలి. గడువు ముగిసిన విత్తనాలు కొనుగోలు చేయరాదు
- విత్తన సంచులపై విత్తన రకం, కంపెనీ పేరు, లాట్ నెంబర్, బ్యాచ్ నెంబర్, తయారైన తేది, గడువుతేది తదితర వివరాలు సరిగ్గా ఉన్నాయో, లేవో చూసుకున్న తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలి.
- బీటి పత్తి విత్తన ప్యాకెట్లపై జీఈఏసి నెంబర్ తదితర అప్రూవల్ నెంబర్, తేది సమాచారంతో రాష్ట్రంలో సాగుకు అనుకూలమో కాదో సరిచూసుకొని కొనుగోలు చేయాలి.
- హైబ్రీడ్ విత్తనం కొనుగోలు చేసేటప్పుడు విత్తన రకం, భౌతిక స్వచ్ఛత, మొలకెత్తే స్వభావం, జన్యుపరమైన నాణ్యతను లేబుల్ మీద ఉన్నాయో, లేదో గమనించి కొనుగోలు చేయాలి.
- గ్రామాల్లో లేని వారి దగ్గర విత్తనాలు కొనరాదని అలాంటి వారి వివరాలు వ్యవసాయాధికారులకు తెలియజేయాలి.

విత్తనాలు కొనేముందు తప్పనిసరిగా ఎంఆర్‌పి ధర చూసుకొని, రసీదుపై సంతకాలు చేయాల్సిందిగా ఆయన సూచించారు.

# హుజూర్‌నగర్ పిఏసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం



**సొసైటి 13 డైరెక్టర్లలో 12 మంది హాజరు**

**కాంగ్రెస్ 10, సిపిఎం 2, సిపిఐ 1**

**హుజూర్‌నగర్‌టౌన్ మే 29 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పిఏసిఎస్ చైర్మన్‌పై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం మీద జిల్లా సహకార సొసైటి అధికారి పద్మ ఆధ్వర్యంలో బుధవారం పిఏసిఎస్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం డైరెక్టర్లలో చైర్మన్ మినహా మొత్తం 12 మంది డైరెక్టర్లు సమావేశానికి హాజరయా ్యరు. విశ్వసనీయ సమాచారం మేరకు అవిశ్వాసం నెగ్గిన హైకోర్టులో కేసు నడుస్తున్నందున ఈ విషయాన్ని అధికారులు బయటకు చెప్పలేదు. హైకోర్టు ఆదేశాల తర్వాత సమాచారం తెలిపే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సొసైటి సూపరిండెంట్ పద్మజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజయ్య, సిఈవో నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, ఇందిరాల లక్ష్మీ, దేవరం మల్లీశ్వరి, గోసుల శ్రీను, జక్కుల మల్లమ్మ, దుగ్గి బ్రహ్మం, కటారు శ్రీనివాస్, కందుల పద్మ, మీసాల శ్యాంసుందర్, భూక్యా లచ్చీరాంనాయక్, జక్కుల నరేందర్, రాయల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గుప్త నిధుల ఆశతో ఇంట్లో క్షుద్రపూజలు



**అనంతగిరి ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్‌లోని ఓ ఇంట్లో గుప్త నిధుల కోసం క్షుద్ర పూజలు చేస్తున్న వ్యక్తులకు పోలీసులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన పద్మ అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇంట్లో పూజలు చేస్తే ఆరోగ్య సమస్యలు పోవడంతో పాటు గుప్త నిధులు లభిస్తాయని మాయమాటలతో నమ్మబలికారు. సదరు మహిళ ఒప్పుకోవడంతో రాత్రి పాడుబడిన ఇంట్లో పెద్ద గొయ్యిని తవ్వి అందులో బొమ్మను ఉంచి పూజలు నిర్వహించారు. ఇంట్లో నుంచి పెద్ద శబ్దాలు వస్తుండటంతో స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. దాడులు నిర్వహించిన పోలీసులు పూజలను అడ్డుకుని పద్మతో సహా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. పూజలో ఓ మైనర్ బాలిక కూడా పాల్గొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనతో చుట్టుపక్కల స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

# పాన్ షాపులను తనిఖీ చేసిన పోలీసులు



**మునగాల ప్రభాతవార్త:** మునగల మండల కేంద్రంలోని పాన్ షాప్‌లను ఎస్ఐ వెంకన్న ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుట్కాల నిషేధంలో భాగంగా షాపులను తనిఖీలు చేసి గుట్కాలను అమ్మకాలు జరపవద్దని సూచించారు. గుట్కాలు అమ్మినట్లయితే చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫాంలు సకాలంలో పూర్తి చేయాలి

## -మెప్మా పిడి కరుణాకర్‌రావు

*మిర్యాలగూడ, మే 29 ప్రభాతవార్త*

పాఠశాలలు తెరిచే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లు సిద్ధం చేయాలని మెప్మా పిడి కరుణాకర్‌రావు అన్నారు.బుధవారం పట్టణంలోని శాంతినగర్, ముత్తిరెడ్డికుంట కమ్యూనిటీహాల్‌లో కుట్టు కేంద్రాలను కమిషన్ యూసూఫ్‌తో కలిసి పరిశీలి ంచిన అయన మాట్లాడారు.స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించేలా మున్సిపాలిటీ పరిధిలోని 26 ప్రభుత్వ పాఠశాలలోని 3972 మంది విద్యార్థినీ విద్యార్థులకుస్కూల్ యూనిఫామ్‌లు కుట్టిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన దుస్తులను సకాలంలో కుట్టి అందుబాటులో ఉంచాలని కోరారు.మహిళా సమాఖ్యలు శ్రీనిధి బకాయిలను జూన్ 3 తేదిలోపు పూర్తిగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి బక్కయ్య, సిఓలుమామిడాల శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి

## ఎఇఓ హిమబిందు

*మిర్యాలగూడ, మే 29 ప్రభాతవార్త*

ఖరీఫ్ సీజన్‌లో పంటలకు సాగు చేసే రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని మిర్యాలగూడ మండల విస్తరణాధికారిణి బి.హిమబిందు అన్నారు.బుధవారం మిర్యాలగూడ మండలం గూడూరు క్లస్టర్‌లోని హట్యాతండాలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అమె మాట్లాడుతూ రైతులు ట్యాగ్ ఉన్న సంచి విత్తనాలను వినియోగించాలని కోరారు. ప్రభుత్వం సబ్సిడిపై అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రశీదు తప్పని సరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు ఉంచాలని, వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ధీరావత్ గాంధీ, పింగ్యా, మంగ్తా, గోన్య, శంకర్, ధర్మ, చత్రు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ వాసికి నందమూర్తి స్వర్ణనంది పురస్కారం

*మిర్యాలగూడ, మే 29 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణానికి చెందిన నటులు, నిర్మాత, సామాజికవేత్త మూసాఅలీఖాన్ నందమూరి స్వర్ణనంది పురస్కారంఅందుకున్నారు. హైద్రాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన నందమూరి స్వర్ణనంది పురస్కారాల కార్యక్రమంలో పూర్వ కేంద్రమంత్రి డాక్టర్ ఎస్.వేణుగోపాలాచారి, అం.ప్ర.ప్రభుత్వ పూర్వ చీఫ్.విఫ్ ఎంఎల్‌సి రుద్రం ాజుపద్మరాజు, జహీరాబాద్‌మాతాజీ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శిఖరం అర్ట్‌థియేటర్స్ శ్రీకృష్ణగొల్ల ఘనంగా నిర్వహించారు.అనంతరం మూసాఅలీఖాన్ మాట్లాడుతూ నందమూరి తారకరామారావు స్వర్ణనంది పురస్కారం అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. భవిష్యత్‌లో నటుడుగా, నిర్మాతగా, సమాజానికి ఉపయోగపడే మంది కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

*త్రిపురారం,29మే,ప్రభాతవార్త :*

నాటి విద్యార్థిని విద్యార్థులు,అలనాటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ఆత్మీయ అపూర్వ కలయికకకు వేదిక అయ్యింది స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.2006-07విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన వారందరూ విద్యార్థి దశను వీడి సుమారు పుష్కరన్న కాలం తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం పేరిట బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగావారి చిన్ననాటి (విద్యార్థి దశలోని) స్నేహితులను చూసి పరస్పరం పారవశ్యం, ఆనందోత్సవాలతో పలకరించుకోవడంతోపాటు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం వారు వివిద రంగాల్లో స్థిరపడి కుంటుంబ బాధ్యతలు మోస్తున్నప్పటికీ వాటిని మర్చిపోయి ఒకే చోట అందరూ సమావేశం కావడం సంతోషదాయకమన్నారు.అలనాటి గత స్మృతులను నెమరువేసుకుంటూ ఆధ్యంతం,అసాంతం ఆనందోత్సవాల మధ్య గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అలనాటి గురువులైన రాజశేఖర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విత్తనాల కొనుగోళ్లపై అవగాహన

*త్రిపురారం,29మే,ప్రభాతవార్త :*



సాగులో ప్రధానమైన విత్తనాల ఎంపిక పట్ల రైతులు అప్రమత్తతో కూడిన అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి ఎం.పార్వతి చౌహాన్ అన్నారు. వానాకాలం సాగుకు వినియోగించే పత్తి ,వరి విత్తనాల ఎంపిక పట్ల తీసుకోవాల్సి జాగ్రత్త అవగాహన సదస్సులు నిర్వహించారు.మండలంలోని పెద్దదేవులపల్లి ,రాగడప వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని పలు గ్రామాలలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ లైసెన్స్ కలిగిని అధికృత డీలర్‌నుండి మాత్రమే లేబుల్,ప్యాకింగ్‌తో కూడిన పత్తి విత్తనాలను వినియోగించాలని ,విడిగా ఉన్న కాలపరిమితి ముగిసిన విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు. కొనుగోలు సమయంలో విధిగా బిల్లు పొంది పంట కాలం ముగిసే వరకు వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని అన్నారు. నాసిరకం ,మొలకెత్తని విత్తనాలను కొనవద్దని,వ్తితనాల ఎంపికలో నాణ్యమైన మేలిరకం విత్తనాలను ఎంపిక చేసుకోవాలని అన్నారు. అదేవిదంగా స్థానిక వ్యవసాయ పరమతి సంఘంలో రైతులు పచ్చిరొట్టె ఎరువులు వినియోగం కొరకు అవసరమైన 79 క్వింటాళ్ల జీలుగు, 30 క్వింటాళ్ల జనుము విత్తనాలు రాయితీపై అందించేందుకు అందుబాటులో ఉన్నాయని, వాటి కొరకు రైతు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డుతో స్థానిక పాక్స్‌లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు నాగరాజు,స్వాతి, రైతులు, పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## గుట్కా ప్యాకెట్లు స్వాధీనం, కేసు నమోదు

*మేళ్లచెరువు మే 29 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ల చెరువులో బుధవారం 7 దుకాణాలలో 1264 గుట్కా ప్యాకెట్లను స్వాధీనపరుచుకొని గుట్కా అమ్ముతున్న 7గురిపై కేసులు నమోదు చేశామని ఎస్ఐ పరమేష్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలల్లో గుట్కా ప్యాకెట్లను అమ్మకం చేయవద్దని, గుట్కా ప్యాకెట్లు అమ్మిన వారిపై చట్ట పరమైన చర్యలుంటాయని ఎస్ఐ అన్నారు.

## రిక్షా కార్మికునికి అర్థిక సహాయం అందజేత

*మిర్యాలగూడ, మే 29 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని 28వ వార్డుకు చెందిన రిక్షా కార్మికుడు అంజయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో రూ.3వేల అర్థిక సహాయంతో పాటు 25కిలోల బియ్యాన్ని అ వార్డు ఇంచార్జి గంగుల బిక్షంఉమామహేశ్వరిలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 28 వార్డులో గత 20 రోజులుగాసొంత ఖర్చుతో మంచినీటి ట్యాంకర్ ద్వారా మంచినీళ్లు అందించడంతో పాటు పలు కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

## 31న బహిరంగ వేలం, ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి

*మిర్యాలగూడ, మే 29 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 5 ద్విచక్రవాహనాలకు ఈనెల 31న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లుమిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అసక్తి ఉన్న వాళ్లు ఉదయం 11గంటల వరకు ఎక్సైజ్‌కార్యాలయానికి చేరుకోవాలని కోరారు. అయన వెంట ఎస్ఐ రాఘవేంద్రగౌడ్‌లున్నారు.

## క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి

*త్రిపురారం,29మే,ప్రభాతవార్త :*

క్రీడలు దేహదారుఢ్యంతో పాటు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని ఎస్ఐ కైగూరి వీరశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ క్రీడలను ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు చేపట్టిన ఈ కార్యక్రమంలో క్రీడాకారులను గుర్తించడంతోపాటు వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చున్నారు. క్రీడాకారులు గెలుపు ,ఓటములు సహజమని భావించి క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ కామర్ల జానయ్య,బాబసాయిపేట ఎంపిటిసి గట్టు యాదగిరి,స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను,గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు అనుముల వెంకట్ రెడి ్డ,రాము,నిర్వాహకులు,తదితరులు ఉన్నారు.



# భూమి కూలి ఉపాధి రక్షణకై ఉధృత పోరాటాలు

## -సిపిఎం పార్టీ కాటారం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

కాటారం, మే 29, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలోని అట్టి చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఉపాధి హామీ పని వివరాలను ప్రజలను అడిగి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ...ఎన్నో ఏళ్లుగా వ్యవసాయ కార్మిక సంఘాలు వామపక్షాలు పోరాట ఫలితంగా సాధించబడిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని అనేక సవరణలతో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. మన రాష్ట్రంలో 54 లక్షల జాబు కార్డులలో కోటి 20 లక్షల మంది కూలీలు పేరు నమోదు చేసుకున్నారు. డిమాండ్ కనుగుణంగా కూలీలకు పని కల్పించడం లేదు గ్రామంలో 20 పనులకు మాత్రమే చేపట్టాలని కేంద్రం చెబుతుంది ఉపాధి పని పథకాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి కార్మికులపై కక్షగట్టి ఉపాధిని తొలగించాలని కుట్ర పన్నుతున్నదని అన్నారు. అందుకే కనీసం వంద రోజులు పని కూడా సంవత్సరంలో చూపించే పరిస్థితి లేదు అని, ప్రతి సంవత్సరం అధికారులు మార్చి నెల లోపుగా వంద రోజులు పని చూపించాలి, కానీ అలా జరుగడం లేదు. ఫలితంగా కార్మికులు 40 రోజులు లేదా 30 రోజుల పని దినాన్ని ఆ సంవత్సరంలో నష్టపోతున్నారు. ఉపాధి కార్మికులతో సంవత్సరంలో కేవలం 70 లేదా 60 రోజులే పని చూపిస్తున్నారు. తక్కిన రోజులే పని చూపిస్తున్నారు. తక్కిన రోజులు పనిచూపించడంలేదు, దీనివల్ల మిగిలిన పని రోజులు రద్దం ఁతున్నాయి. అధికారులు ము ందుగా పని ప్రాంతాన్ని సూ చించకపోవడం వల్ల ఇలా జరుగుతుందని అన్నారు. అం తేకాదు కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చ యాలని, ఉపాధి కార్మికులకు 12 000 ఇస్తామన్నారు, మహిళలకు 2500 నెలకు ఇస్తామనానరు, 2000 పింఛన్ని 4000 చేస్తానన్నారు, ఇవి అమలు చేయాలని, ఉపాధి పనిలో అవకతవకలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బొడ్డు కిషోర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 4న ర్త్రాష్ట్రవ్యాప్తంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు ఈసీ ఆదేశం

ప్రభాతవార్త- బాలసముద్రం:

దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరడంతో వచ్చే నెల 4వ తేదిన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. కౌంటింగ్ ఏర్పాట్లను న్యూఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ఎలక్షన్ కమీషనర్ రాజీవ్‌కుమార్ పర్యవేక్షించారు.ం

# మానవత్వం చాటిన సీనియర్ పాత్రికేయుడు బొర్రన్న

కాటారం, మే 29, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రమైన గారేపల్లి హోమాలి సంఘం మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదరంలో స్వల్ప గాయాలైన కాటారం గ్రామానికి చెందిన మారపాక వెంకటయ్య అనే వ్యక్తికి రూ. 2000లు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటారు. ఆయనకు ఆర్థిక సాయం అందించిన సందర్భంగా దళితులు బొర్రన్నను అభినందించారు.

# విత్తన దుకాణాలలో విస్తృత తనిఖీలు

## పాల్గొన్న ఎస్సై నరేష్

మల్హర్‌రావు, మే 29, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయితీ పరిధిలో గల ఎరువులు, పురుగు మందుల, విత్తనాల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ తో కలిసి కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు కావలసిన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు అందించాలని, ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి క్రయవిక్రయాలు జరపాలని దుకాణ నిర్వాహకులను ఆదేశించారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్లాక్ మార్కెట్లోకి విత్తనాలను



తరలించి అధిక ధరలకు అమ్మితే దుకాణం యొక్క లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తప్పవు

## -విత్తన డీలర్ల అవగాహన సదస్సులో వ్యవసాయాధికారి సుధాకర్



మల్హర్‌రావు, మే 29, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు వ్యవసాయ అధికారి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విత్తన డీలర్ల అవగాహన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ మాట్లాడుతూ వానాకాల సీజన్ ప్రారంభమవుతున్న ప్రస్తుత తరుణంలో మండలంలోని విత్తన దుకాణాలు నిర్వహిస్తున్న ప్రతి డీలరు జాగ్రత్తగా ఉండాలని, నాణ్యమైన విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని డీలర్లకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన కనీసం మద్దతు ధర కంటే ఎక్కువ రేట్లకు అమ్మిన, ప్రభుత్వం నిబంధనలు పాటించపోయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల విత్తన డీలర్లు పాల్గొన్నారు.

# నిర్మాణాల్లో వేగం పెంచాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మాణం తదితర అంశాలపై వైద్య, టిజియండిసి, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా 63 ఉప ఆరోగ్య కేంద్రాలలు నిర్మాణానికి చర్యలు చేపట్టగా 17 పూర్తికాగా, 23 పురోగతిలో ఉన్నాయని, 9 నిధులు సమస్య వల్ల ప్రారంభం కాలేదని, 7 ఇంకనూ చేపట్టాల్సి ఉందని, 7 చోట్ల స్థల సమస్య ఉన్నట్లు తెలిపారు. వీటిలో 47 జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతో చేపట్టినట్లు తెలిపారు. టెండర్ దాఖలు కాని వివరాలు అందచేయాలని ఆదేశించారు. 6 చోట్ల కేంద్రాలు నిర్మించాల్సి ఉందని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డిఎంఎఫ్టీ నిధులతో చేపట్టిన భవనాలు నిర్మాణాలు పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు. బాగిర్తిపేట, చెన్నాపూర్, చిన్నకోడెపాక, రంగయ్యపల్లి నిర్మాణాల్లో జాప్యానికి కాంట్రాక్టరుకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. బుద్దారం, చల్లగరిగలో శిథిలావస్థలో ఉన్న భవనాలు తొలగించి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణం పూర్తయిన భవనాలకు సంబంధిత మెడికల్ అధికారి నుండి ధృవీకరణలు తీసుకోవాలని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

## -ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి

## -కాటారంలో కనకదుర్గ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

కాటారం, మే 29, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలో కనకదుర్గ పిల్లింగ్ స్టేషన్ ను ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...ఫిల్లింగ్ స్టేషన్లో వినియోగదారులక నాణ్యమైన సేవలను అందించాలని కోరారు. కార్యక్రమంలో పిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం చల్ల జక్కిరెడ్డి, బొమ్మన మల్లారెడ్డి, ఎంపిటీసి జాడి మహేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, బొమ్మన శ్రీనివాస్ రెడ్డి, బొమ్మన రవీందర్ రెడ్డి, పీచర రామకృష్ణ రావు, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, చీమల రాజు, చీర్ల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## -ఏడిఏ రామారావు నాయక్

శాలిగౌరారం ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో నకిరేకల్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు(ఏడిఏ) రామారావు నాయక్ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. జీలుగ, జనుము సబ్సిడీ విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని రైతులను కోరారు. ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రైతులు జనుము జీలుగు విత్తనాలను వాడినట్లయితే సూక్ష్మజీవులు నశించి పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. శాలిగౌరారం మండలానికి 100 క్వింటాల జీలుగు విత్తనాలు రావడం జరిగిందని, ప్యాక్స్ ఆఫీసులో 30 కేజీల జీలుగ విత్తనాల బ్యాగుకు రూ.2790లకు గాను సబ్సిడీపై రూ.116కు రైతులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు. నకిరేకల్ డివిజన్ మొత్తానికి 750 క్వింటాల విత్తనాల మంజూరు చేయగా 448.5 క్వింటాల విత్తనాలు రావడం జరిగిందని, రానున్న వానాకలంలో 23 వేల ఎకరాలు కాటన్, 20 వేల ఎకరాల వరకు వరి సాగు చేసే అవకాశం ఉందని రామారావు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల వ్యవసాయ అధికారి సౌమ్య శృతి, ప్యాక్స్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు, ఏఈఓలు కొండా నవీన్ కుమార్, శ్రవణ్ కుమార్, కీర్తి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

ఆలేరు ప్రభాతవార్త:




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకే ఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు సరిపడా విత్తనాలను సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలని ఎరువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఫర్టిలైజర్ షాపులలో నకిలీలను బెడద అరికట్టి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా జూన్‌లోపే రైతు రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. పంటలకు సమగ్ర భీమాను వర్తింపజేయాలని కోరారు. రైతుబంధును విడుదల చేసి రైతులకు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ పరికరాలను 75/ సబ్సిడీపై అందించాలని పంటల ప్రణాళికను తయారు చేసి ముందుగానే మద్దతు ధరను బోనస్ ప్రకటించాలని, కనీస మద్దతు ధర రైతు రుణ విముక్తి చట్టాలను పార్లమెంట్‌లో ఆమోదించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సన్నాళ్లకే బోనస్ కాకుండా దొడ్డు రకానికి కూడా బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల సోమయ్య, కళ్లెపు అడివయ్య, ఇక్కిరి సహదేవ్ అన్‌రెడ్డి, బాల్ రెడ్డి, దొంతిరి అంజిరెడ్డి, చిరబోయిన బాలయ్య, మారుజోడు సిద్దేశ్వర్, పంజాల మురళి, మాలోతు మోతిలాల్, ఇక్కిరి సిద్దులు, ఎర్రంబెల్లి ఐలయ్య, ఎలగందుల సిద్దులు, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి-చిట్యాల రహదారిపై వాహనాల తనిఖీలు

## -70 కేసులు నమోదు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారిపై ట్రాఫిక్ పోలీసులు బుధవారం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీలలో భాగంగా 15 నెంబర్ ప్లేట్‌లేని వాహనాలు, 25 హెల్మెట్ లేని వాహనాలు, 30 సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు, మొత్తం డేట్ బై కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు సరైన పత్రాలు లేకుండా రోడ్ల మీదకి రావద్దని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# బీజేపీ జిల్లా రజక సెల్ కన్వీనర్‌గా బాలకిషన్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా రజక సెల్ కన్వీనర్‌గా మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కొత్తపల్లి బాలకిషన్‌ని నియమిస్తూ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దుర్గాపతి లక్ష్మీనారాయణ గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, పొత్తంశెట్టి రవీందర్, గూడూరు నారాయణరెడ్డి, బూర నర్సయ్య గౌడ్, పివి శ్యాంసుందర్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

రోడ్డు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని వేల్పుపల్లి గ్రామ పరిధిలోని ఉజ్జవాని కుంట, తండా జగ్గారెడ్డి తండాలో వేస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. జగ్గారెడ్డి తండాలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడిపాటి మధుసూదన్ రెడ్డి, ధూప్ సింగ్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త


# నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## -ఏడిఏ రామారావు నాయక్

శాలిగౌరారం ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో నకిరేకల్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు(ఏడిఏ) రామారావు నాయక్ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. జీలుగ, జనుము సబ్సిడీ విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని రైతులను కోరారు. ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రైతులు జనుము జీలుగు విత్తనాలను వాడినట్లయితే సూక్ష్మజీవులు నశించి పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. శాలిగౌరారం మండలానికి 100 క్వింటాల జీలుగు విత్తనాలు రావడం జరిగిందని, ప్యాక్స్ ఆఫీసులో 30 కేజీల జీలుగ విత్తనాల బ్యాగుకు రూ.2790లకు గాను సబ్సిడీపై రూ.116కు రైతులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు. నకిరేకల్ డివిజన్ మొత్తానికి 750 క్వింటాల విత్తనాల మంజూరు చేయగా 448.5 క్వింటాల విత్తనాలు రావడం జరిగిందని, రానున్న వానాకలంలో 23 వేల ఎకరాలు కాటన్, 20 వేల ఎకరాల వరకు వరి సాగు చేసే అవకాశం ఉందని రామారావు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల వ్యవసాయ అధికారి సౌమ్య శృతి, ప్యాక్స్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు, ఏఈఓలు కొండా నవీన్ కుమార్, శ్రవణ్ కుమార్, కీర్తి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.


# అందుబాటులో ఎరువులు, విత్తనాలు

## -వ్యవసాయాధికారి బుషింద్ర మణి

వేములపల్లి ప్రభాతవార్త:



వానాకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అందుబాటులో ఉన్నట్లు వేములపల్లి మండల వ్యవసాయాధికారి బుషింద్ర మణి, పిఏసీఎస్ కార్యదర్శి బోయనపల్లి రవీందర్ రావులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్‌లో రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడుతూ.. యూరియా బస్తాకు రూ.266.50, డిఏపి బస్తాకు రూ.1350తో పాటు విత్తనాలు జీలుగ 30 కిలోలకు గాను ధర రూ.1116, ఎంటియు 1010-ధర 25 కిలోలకు రూ.987.50, కేఎన్ఎం-118, 25 కిలోలకు రూ.987.50లకు విక్రయించనున్నట్లు తెలిపారు. ఎరువులు విత్తనాలు అవసరమైన మండలంలోని రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తమవెంట తీసుకొని రావాలని సూచించారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసిన ఐఎన్‌టియుసి-327 నాయకులు

రాజాపేట ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని బుధవారం యాదగిరిగుట్ట తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి-327 భువనగిరి డివిజన్ సెక్రటరీ క్యార నర్సింగరావు, భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేషన తదితరులు పాల్గొన్నారు.

# వైదిక పురోహితరత్న రామకృష్ణ శర్మకు ఘన సత్కారం

## -ఏడిఏ రామారావు నాయక్

శాలిగౌరారం ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో నకిరేకల్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు(ఏడిఏ) రామారావు నాయక్ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. జీలుగ, జనుము సబ్సిడీ విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని రైతులను కోరారు. ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రైతులు జనుము జీలుగు విత్తనాలను వాడినట్లయితే సూక్ష్మజీవులు నశించి పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. శాలిగౌరారం మండలానికి 100 క్వింటాల జీలుగు విత్తనాలు రావడం జరిగిందని, ప్యాక్స్ ఆఫీసులో 30 కేజీల జీలుగ విత్తనాల బ్యాగుకు రూ.2790లకు గాను సబ్సిడీపై రూ.116కు రైతులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు. నకిరేకల్ డివిజన్ మొత్తానికి 750 క్వింటాల విత్తనాల మంజూరు చేయగా 448.5 క్వింటాల విత్తనాలు రావడం జరిగిందని, రానున్న వానాకలంలో 23 వేల ఎకరాలు కాటన్, 20 వేల ఎకరాల వరకు వరి సాగు చేసే అవకాశం ఉందని రామారావు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల వ్యవసాయ అధికారి సౌమ్య శృతి, ప్యాక్స్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు, ఏఈఓలు కొండా నవీన్ కుమార్, శ్రవణ్ కుమార్, కీర్తి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలు సబ్సిడీపై అందించి రుణమాఫీని అమలు చేయాలి

## -ఏఐకేఎంఎస్ డిమాండ్

మోటకొండూర్ ప్రభాతవార్త:

రైతాంగానికి సకాలంలో నాణ్యమైన విత్తనాలు సబ్సిడీపై అందించి జూన్‌లోపే రైతు రుణమాఫీని అమలు చేయాలని భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోటకొండూర్ మండలం కేంద్రంలో సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేయాలని ఫర్టిలైజర్ షాపులలో నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతులకు జూన్ నెలకు ముందే రుణమాఫీ చేసి కొత్త రుణాలను రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే పంటలకు సమగ్ర భీమాను వర్తింపజేయాలని కోరారు. ఫర్టిలైజర్ ఎరువులను సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా




కార్యదర్శి కళ్లెపు అడివయ్య, ఇక్కిరి సహదేవ్, దొంతిరి అంజిరెడ్డి, చిరబోయిన బాలయ్య, గడ్డం నాగరాజు, పంజాల మురళి, మారుజోడు సిద్దేశ్వర, కట్ట సమరసింహారెడ్డి, ఇక్కిరి సిద్ధులు, ఎర్రంబెల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

## -గోదా శ్రీరాములు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూరు అంజయ్య ఆశయలను ముందుకు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలోని ఇక్కుర్తి గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు క్రామేడ్ ఆయిలి అంజయ్య సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి హరి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కామ్రేడ్ అంజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆయిలి అంజయ్య ఇక్కుర్తి గ్రామంలో తన చిన్నతనంలో భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ సాయుధ పోరాటాల స్ఫూర్తితో ఆ గ్రామంలో భూ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని భారత కమ్యూనిస్టు పార్టీని గ్రామ శాఖకు ముఖ్య పాత్ర పోషించి కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకుపోయిన అంజయ్య గత రెండు నెలల నుంచి అనారోగ్యంతో



బాధపడుతు చనిపోవడం జరిగింది. అంజయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆయిల్ సత్తయ్య, జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్, మోటకొండూరు మండల కార్యవర్గ సభ్యులు బోలగాని అశోక్, బీరకాయల మధు, జీవకలపల్లి పాండు, ఆయిల్ శీను, కుటుంబ సభ్యులు భరత్, దడిగా రాములు, వట్టి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని గోపాల్పూర్, నాగాయపల్లి, నాగయ్య పల్లి తండా, మాదాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను నాణ్యతగా చేయాలని, నీటి వసతి, విద్యుదీకరణ వంటి పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మండల పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి




# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

గుండాల ప్రభాతవార్త:



పాఠశాల నూతన విద్యాసంవత్సరంలో బడిబాట కార్యక్రమం ప్రారంభించడానికి ముందే గుండాల మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లోని పనులను వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయాలని మండల ఎంపీడీవో దేవికా కోరారు. బుధవారం మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, పెద్ద పడిశాల, తుర్కలషాపురం, వంగాల, పాచిల్ల బడులలో జరుగుతున్న పనులను ఎంపీడీవో పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం ఏసి తగు సూచనలు చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైర్మన్లు సమన్వయంతో ఆయా బడులలో విద్యుత్, మరుగుదొడ్డు, త్రాగునీరు, మైనర్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఆకస్మిక పరిశీలనలో గుండాల పంచాయతీ కార్యదర్శి రమేష్, పాచిల్ల పంచాయతీ కార్యదర్శి రచ్చ మౌనిక, సిఆర్‌పి దేవనబోయిన లింగయ్య తదితరులు అన్నారు.

# సుజాతకు నివాళ్లు

ఆలేరు ప్రభాతవార్త:




ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ సతీమణి సుజాత ఇటీవల బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందగా, తాను చనిపోతూ మరో ఆరుగురికి పునర్జన్మ కల్పించడంతో జీవన్ దన్ సంస్థ దశదినకర్మకు బుధవారం వారి కుటుంబ సభ్యులకు అవయవ దానం సర్టిఫికెట్‌ను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, పలువురు ప్రముఖులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు

# హనుమాన్ భక్తులకు భిక్ష కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



హనుమాన్ దీక్ష ధారణ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం రాజాపేట పెరిక వాడలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉన్న మల్లమ్మ హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెరిక వాడ ప్రజలు మల్లమ్మని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు అనేకం చేయాలని స్వాములు మల్లమ్మకు ఆశీర్వాదం ఇచ్చారు.

# నిషేధిత గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## - ఎస్ఐ జి.ముత్తయ్య

హుజూర్‌నగర్‌టౌన్ మే 29 (ప్రభాతవార్త)

ప్రభుత్వ నిషేధించిన గుట్కా ప్యాకెట్లను, పొగాకు ఉత్పత్తులను అమ్మినా, కొన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములుసెంటర్, లింగగిరి రోడ్డు, మజీద్ కాంప్లెక్స్, ఇందిరాచౌక్ సెంటర్లలో ఉన్న పాన్‌షాప్‌లు, కిరాణ షాప్‌ల్లో విస్తృతంగా తనిఖీలు చేసి గుట్కాలు, పాన్ మసాలాలు, అంబర్ వంటి వాటిని ప్రభుత్వం నిషేధించిందని అలాంటి వాటిని అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకొని షాపులు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. గతంలో గుట్కా ప్యాకెట్లు అమ్మిన యజమానులను ఈ సందర్భంగా ప్రత్యేక



కౌన్సిలింగ్ ఇచ్చి వాటిని అమ్మరాదని హెచ్చరికలు జారీ చేశారు.ఆయన వెంట ఏఎస్ఐలు బలరాంరెడ్డి, రమేష్, పోలీసులు ఉన్నారు.

## చల్లూరులో ప్రజా సేవా సమతి సాయం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన బైకని బీరప్ప చనిపోగా ఆ కుటుంబాన్ని బుధవారం పరామర్శించి నివాళ్ళులు అర్పించి సేవ సమితి తరపున 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బైకని బీరప్ప గ్రామంలో పాల సంఘం అధ్యక్షులుగా పాల సంఘం అభివృద్ధికి విశేషమైన సేవలు చేశారన్నారు. ప్రజా సేవ సమితి కార్యక్రమాలు, ప్రజలకు సేవ చేయుటలో గ్రామ అభివృద్ధిలో ముందు వరుసలో ప్రజా సేవ సమితి ఉంఉటందని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు గౌడ్, భీమాగాని మధు గౌడ్, పోతరాజు ఎల్లయ్య, కే.నర్సయ్య, ఎర్ర స్వామీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

(ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త జయపాల్ రెడ్డి ప్రమాదవశాత్తూ మరణించగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ద్వారా కేసీఆర్ రూ.2లక్షల విలువైన చెక్కును నామినీగా ఉన్న ఆయన భార్య లక్ష్మికి కుటుంబ సభ్యుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అందజేశారు. వారితోపాటు జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేషన, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ శేషగిరి, రవితో పాటు మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు

గూడూరు, మే 29, (ప్రభాతవవార్త



కిరాణ వ్యాపారులు లేదా ఇతర వ్యాపారులు తమ దుకాణాల్లో ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు సిఐ బాబారావు హెచ్చరించారు. గూడూరు పోలీస్ సర్కిల్‌లోని గూడూరు, కొత్తగూడ మండల కేంద్రాల్లో బుధవారం ఏకకాలంలో పోలీసులు దుకాణాలపై దాడులు నిర్వహించి ఆయా దుకాణాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసారు. కొత్తగూడ మండల కేంద్రంలో సిఐ బాబురావు ఆధ్వర్యంలో, గూడూరు మండల కేంద్రంలో ఎస్ఐ సిహెచ్ నగేష్‌ల ఆధ్వర్యంలో దుకాణాలపై దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు గూడూరులోని చాముండి కిరాణం, విజయ్ కిరాణం, షకీల్ కిరాణం దుకాణాల్లో సోదాలు నిర్వహించగా రూ.66 వేల విలువ గల గుట్కా, అంబర్ ప్యాకెట్లు పట్టుబడ్డాయని గూడూరు ఎస్ఐ నగేష్ తెలిపారు. అదేవిధంగా కొత్తగూడ మండల కేంద్రంలో సాంబశివుడు అనే వ్యక్తి నిర్వహిస్తున్న కిరాణం దుకాణంలో కూడా సిఐ బాబురావు ఆధ్వర్యంలో సోదాలు జరపగా పెద్ద మొత్తంలో పొగాకు ఉత్పత్తులు గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ దిలీప్ తెలిపారు. సంబంధిత దుకాణదారులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిందని, వ్యాపారులు ఇందుకు భిన్నంగా తమ దుకాణాల్లో గుట్కా, అంబర్‌లాంటి పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

### -వ్యవసాయధికారి మండ రాజ్‌కుమార్

(ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి మండ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. భూమి సారాన్ని పెంచి, పంట అధిక దిగుబడికి తోడ్పడే పచ్చి రొట్ట ఎరువులైన జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి, అని జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని బుధవారం ఉదయం 9 గంటల నుండి రైతువేదికలో టోకెన్ తీస్కోని మండల కేంద్రంలో ఉన్నా విశాల సహకార సంఘం లి., ఎల్కతుర్తి సంఘంలో విత్తనాలు పొందవచ్చును అని వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ అన్నారు.

హుజూర్ నగర్ వార్త

## చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

నేరేడుచర్ల మే 29 (ప్రభాతవార్త



నేరేడుచర్లలో వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో బుధవారం కీ.శే. గుండా కొండయ్య లింగమ్మల కుమారుడు గుండా సత్యనారాయణ పద్మావతి కుమారులు గుండా భరత్, గుండా అరవింద్ కుటుంబసభ్యులు విరాళంగా ఇవ్వగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లిలక్ష్మీనరసింహారావు, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరు శ్రీనివాస్, వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మి ప్రసన్న, జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, సోమప్ప దేవాలయం మాజీ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు ఊట్కూరు నటరాజ్, తడకమళ్ల పరమేశం, పాల్వాయి గోపాలకృష్ణ, కట్ట మూరి మధు, ఒరుగంటి శ్రీనివాస్, కొత్త శోభన్, నకిరెకంటి వంశీ, మహంతు సాయి, సుప్రతీక్, శ్రీనివాస్, చారి, పుల్లయ్య, జగన్నాధాచారి, శ్రీనివాసాచారి తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన హనుమాన్ జయంతి ఉత్సవాలు

మేళ్లచెరువు మే 29 (ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమాన్ జయంతి ఉత్సవ కార్యక్రమాలు కలశ స్థాపనతో ప్రారంభమయా య్యి. సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శన ం ప్రసాదాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన హనుమాన్ జయంతి ఉత్సవాలు

మేళ్లచెరువు మే 29 (ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమాన్ జయంతి ఉత్సవ కార్యక్రమాలు కలశ స్థాపనతో ప్రారంభమయా య్యి. సహస్రనామ అ ర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శన ం ప్రసాదాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలి

మేళ్లచెరువు మే 29 (ప్రభాతవార్త

స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఎంఈవో భూక్య సైదానాయక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలంతా తమ తమ పిల్లలను 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయులు ఉన్నారని, నాణ్యమైన విద్యాబోధన అందిస్తారని, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాం డ్రస్‌లు ఇంకా అనేక సౌకర్యాలను విద్యార్థులకుకల్పించడం జరుగుతుందని, ఫీజుల భారం లేకుండా అనేక సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు తల్లిదండ్రులంతా తమ తమ బాల బాలికలను పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, పాఠశాల కమిటీల సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం హామీ మేరకు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



*తిరుమలగిరి, మే 29, ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఉప ఎన్నిక ముగిసినందున ఎన్నికల కమీషన్ అనుమతితో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సడలింపు తీసుకుని ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు యుయస్పిసి, జాక్టో ప్రతినిధులతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జరిపిన చర్చల్లో ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని వెంటనే షెడ్యూల్ విడుదల చేస్తామన్నారని, నేటివరకు ఎన్నికల సంఘానికి ప్రభుత్వం నుండి లేఖ పంపకపోవటం విచారకరమన్నారు. తొమ్మిదేళ్ళుగా పదోన్నతులు, ఆరేళ్ళుగా బదిలీలు లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తీరని నష్టం జరుగుతున్నదని, ఉపాధ్యాయుల పదోన్నతులకు ఏర్పడిన న్యాయపరమైన ఆటంకాలన్ని తొలగిపోయినందున గత అక్టోబర్‌లో అర్థాంతరంగా నిలిపివేసిన బదిలీలు, పదోన్నతల ప్రక్రియను విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పునఃప్రారంభించాలని, గత అక్టోబర్‌లో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్స్ అందరినీ రిలీవ్ చేసి నూతన పాఠశాలలకు పంపించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను కూడా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని కోరారు.

# ఈ మురికి వాడల్లో ఇంకా ఎన్ని ఎండ్లు ఉండాలో

## -15 సంవత్సరాలకు పైగా వీధిలో మురుగు పారుతున్న పట్టించుకునే నాధుడే లేక పాయే

*తుంగతుర్తి, మే 29 ప్రభాతవార్త:*

గడిచిన 15 సంవత్సరాలకు పైగా తుంగతుర్తి మండలం వెంబడి గ్రామంలోని 9వ వార్డు వీధిలో ఒక్క పక్క ఇంటి నుండి వస్తున్న మురుగు నీరు మరొక పక్క వర్షం పడితే చిన్న చెరువుగా మారి నెలల తరబడి దుర్గంధం కంపు కొడుతున్న నాటి గ్రామపంచాయతీ సర్పంచులు నేటి అభివృద్ధి అధికారులు పట్టించుకోవడం లేదని వీధి వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం చివరి మాసంలో నాటి ఎమ్మెల్యే నూతన డ్రైనేజీ కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయగా ప్రజా ప్రతినిధులు మాత్రం వేరొక చోట కట్టారని విమర్శలు కురిపిస్తున్నారు. ఏది ఏమైనా తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రత్యేక నిధులు



కేటాయించి 9వ వార్డులో నూతన డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేయాలని వీధివాసులైన దేశబోయిన హరీష్ యాదవ్, కొల్లూరు వేణు, దేశబోయిన ఉప్పలయ్య, జోగయ్య, వెంకటయ్య, వెంకన్న కోరుతున్నారు.

# పత్తి విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి

*పెద్దవూర, మే 29 ప్రభాతవార్త:*

పత్తి విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు పాటించాల్సిన జాగ్రత్తల గురించి పెద్దవూర మండలంలోని నాగార్జునసాగర్ క్లస్టర్ పరిధిలో ఉన్న పొల్తితండ గ్రామంలో అవగాహన సమావేశ కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి సీహెచ్.రాములు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి విత్తనాలు మార్కెట్లో ప్యాకింగ్ లేకుండా విడిగా అంటే లూజు విత్తనాలు, గడువు ముగిసిన విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దన్నారు. రైతులు లైసెన్స్ కలిగిన అధీకృత డీలర్ నుండి ప్యాకింగ్ చేయబడిన లేబుల్ కలిగిన పత్తి విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి. పత్తి విత్తనాలను డీలర్ వద్ద నుండి రైతు కొనుగోలు చేసేటప్పుడు దానికి సబంధించిన బిల్లు రశీదు తప్పకుండా తీసుకుని భద్రపర్చుకోవాలి. రైతు డీలర్ వద్ద నుండి తీసుకున్న బిల్లును, విత్తనాల ప్యాకెట్లను పంట కాలం ముగిసే



వరకు రైతులు జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని నాగార్జునసాగర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సీహెచ్.రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు నల్లేరు మీద నడకే

*వేములపల్లి ప్రభాతవార్త:*

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు నల్లేరు మీద నడకే అని వేములపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగవల్లి మధు ధీమా వ్యక్తం చేశారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు పథకాల అమలకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డబ్బు సంచులతో వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఈ ఎనుగుల రాకేష్ రెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు. తెలంగాణ శాసన మండలిలో పట్టభద్రుల గళం వినిపించాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుతేనే సాధ్యమన్నారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం అద్భుతమైన పోరాటపటిమ ప్రదర్శించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# చుక్క ముత్తయ్యకు ఘన నివాళులు

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో సిపిఐ టౌన్ కార్యదర్శి చుక్క ముత్తయ్య బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు చుక్క ముత్తయ్య పార్థీవ దేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చుక్క ముత్తయ్య సిపిఐ పార్టీలో ప్రజానాట్య మండలి కళాజాతలో చేసిన సేవలు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, ఉప్పుల ముత్యాలు, మోత్కూర్ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, టౌన్ కార్యదర్శి మల్లేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, ఎఐవైఎఫ్ మోత్కూర్ మండల కార్యదర్శి శేఖర్ రెడ్డి, సిపిఐ మండల నాయకులు నాగిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్, బీజేపీ నాయకులు నివాళులు అర్పించారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి

*తిరుమలగిరి, మే 29, ప్రభాతవార్త :*



అమ్మ ఆదర్శ పాఠశాలకు మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు కోరారు. బుధవారం తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ వెంకట్రావు వీడియో కాన్ఫరెన్స్ తీసుకున్నారు. గ్రామలంఓని పాఠశాలల అభివృద్ధి పనులను ఎస్ హెచ్ జి సంఘాలతోనే చేయించి వారికి వెంటనే బిల్లులు ఇవ్వాలని సూచించారు. పనుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారి పైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో ఎంపీడీవో లాజర్, మునిసిపాలిటీ కమీషనర్ రామదుర్గరెడ్డి, ఎం.ఈఓ శాంతయ్య, ఎంపీఓ మారయ్య, ఎపిఎం సైదయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంఘ బందాల అధ్యక్షురాల్లు, కార్యదర్సులు, కోశాదికారులు వివోఏలు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌దేశ ద్రోహమే

*తుంగతుర్తి, మే 29 ప్రభాతవార్త:*



ఫోన్ ట్యాపింగ్ మానవుని హక్కులను కాలరాస్తూ దేశద్రోహ నేరమని దీనిపై బాధ్యులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చింతకుంట్ల వెంకన్న మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తీసుకరావడానికి పోలీసు ఉన్న తాధికారులతో కుమ్మక్కై, వా ్యపారస్తుల కీలక పదవులు పోషిస్తున ్న జడ్జీలు, జర్నలిస్టులు, ప్రతిపక్ష నాయకుల నుండి కోట్ల రూపాయలు సాధించుటకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించి, నియంత పాలన సాగించినట్లు ఆయన విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వివాదములు కేసీఆర్ కుటుంబీకులతో పాటు నాటి మాజీ మంత్రులు, బాధ ్యతాయుతమైన పోలీస్ అధికారులు ఉన్నారు. కావున ముఖ ్యమంత్రి పూర్తిస్థాయిలో విచారణ జరిపి కేసీఆర్‌తో పాటు బాధ్యులపై దేశద్రోహం కేసు నమోదు చేస్తూ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# శుభకార్యంలో పాల్గొన్న ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండల రాము

*కొండమల్లేపల్లి, మే 29 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన జబు ్బ క్రిష్ణ యాదవ్ ధనమ్మ దంపతుల కుమార్తె, కుమారుడు అంజలి, అఖిల్ యాదవులకు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం కొండ మల్లేపల్లిలోని నల్లగొండ రోడ్డులో తన నివాసంలో బుధవారం ఘనంగాతద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, యాదగిరి, చారి తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ రికార్డు ప్రకారం నాలాలు సర్వే చేస్తే!?

### -అక్రమణ నిర్మాణాలు వెలుగు
### -చర్యలు తీసుకుంటే పరిస్థితి మెరుగు

పరకాల- ప్రభాతవార్త:

పరకాల పట్టణంలోని దామెర చెరువు ఐదు తూముల నాలాలు, మత్తడి కాలువను రెవిన్యూ రికార్డుల ప్రకారం సర్వే చేస్తే వాస్తవాలు బయటపడుతాయని పలువురు అంటున్నారు. ఒకప్పుడు దామెర చెరువు కింద ఉన్న ఆయకట్టు భూములకు సాగునీరందించేందుకు ఐదు తూములు ఏర్పాటు చేశారు. పంటలకు పారే ఆ నీరు చివరికి మండలంలోని నాగారం శివారులోని పైడిపల్లి చెరువులోకి చేరుకునేది. అయితే పరకాలలో బస్‌స్టేషన్, ఆర్టీసీ డిపో ఏర్పాటు కావడంతో ఆయకట్టు భూములన్నీ కాలనీలుగా మారి. నివాసాలు ఏర్పడ్డాయి. ఆ నివాసాల్లోనే నాలాలు కూడా కలిసిపోయాయి. ఎవరు పట్టించుకోకపోవడం గమనార్హం. ఒకప్పుడు ఆయకట్టు భూములన్నీ సీతారాం పురం(మాదారం) గ్రామపంచాయతీ పరిధిలో ఉండేవి. ఆ సమయం లోనే ఆ భూములు నివాస స్థలాలుగా మార్చి విక్రయించారు. దాని తర్వాత దామెర చెరువు పరకాల గ్రామపంచాయతీ పరిధిలోకి వచ్చింది.



ఆ సమయంలో దామెర చెరువు ఆయకట్టు భూములు ఇళ్ల నిర్మాణాలు జరిగాయని నాటి వయోవృద్ధులు చెబుతున్నారు. అలాగే పురపాలక సంఘంగా పురోగతి పొందినప్పటికి అక్రమ నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం లేకుండా భవన నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయనేది ప్రధాన ఆరోపణ. కాగా రెవిన్యూ, ఐబి అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహిస్తే అక్రమ నిర్మాణాలు వెలుగులోకి వస్తాయని పలువురు అంటు న్నారు. అలాగే దానిపై తగిన చర్యలు తీసుకుంటే ఆ ప్రాంత పరిస్థితులు మెరుగుపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనులు పకడ్బందీగా పూర్తిచేయాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

*జనగామ టౌన్, మే 29 (ప్రభాతవార్త :*

అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనులు పకడ్బందీగా సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశించారు. జనగామ జిల్లాకేంద్రంలోని కొత్తబస్తీలో గల ఎంపీయూపీఎస్, ఉర్దూమీడియం ఎంపీయూపీఎస్ పాఠశాలలు, శామీర్‌పేటలోని జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక, ఉన్నతపాఠశాలలు, ఎల్లంల ఎంపీపీఎస్ పాఠశాల, బాణాపురం పరిధిలోగల ఎంపీపీఎస్ పాఠశాలల్లో విస్తృత పర్యటన చేపట్టి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోని లైట్లు, ఫ్యాన్ల మరమ్మతుల పనులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తాగునీటి సంపులు, వాష్ ఏరియా ప్లాట్‌ఫాం, ట్యాప్‌లను తనిఖీచేసి పకడ్బందీగా నిర్మించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా



వ్యాప్తంగా 291పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టగా ఇప్పటికే 93పాఠశాలల్లో మౌలిక వసతులు, సుందరీకరణ పనులు పూర్తయ్యాయని, మిగతా పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతుల పనులను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రధానంగా పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లేబర్‌సంఖ్యను పెంచాలని, సంపులను పటిష్టంగా నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఈఓ కె.రాము, డీసీఎస్ఓ రోజారాణి, డీఆర్‌డీఓ మొగులప్ప, డీఎంసీఎస్ ప్రసాద్, డీటీసీఎస్ శ్రీనివాస్, సంబంధిత అధికారుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, మే 29, ప్రభాతవార్త

కల్తీ విత్తనాలను అమ్ముతున్న దుకాణాదారులపై చర్యలు తీసుకోవాలని క్రిమిసంహారక మందుల కల్తీని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్‌ను దొడ్డు రకం వడ్లకు కూడా ఇవ్వాలని గురువారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు న్యూడెమాక్రసీ ఏఐకేఎంఎస్‌లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల బాలరాజు మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైందంటే విత్తనాల కల్తీమయం జరుగుతున్నదని దీనిని అరికట్టడంలో వ్యవసాయశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా విత్తనాల షాపులపై తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులకు అన్ని రకాల విత్తనాలపై 75 శాతం సబ్సిడీపై విత్తనాలు అందించాలని ఆయన కోరారు. న్యూడెమాక్రసీ డివిజన్ సెక్రటరి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ ఒకేసారి రెండు లక్షల రుణమాఫీని చేస్తామని ప్రకటించి అమలు చేయకుండా ఆగస్టు 15 వాయిదా వేసిందని ఇది రైతులు నిరాంకుశపరిచిందని వెంటనే రుణమాఫీ అమలు చేయాలని ఆయన



డిమాండ్ చేశారు. పంటలకు ముందుగానే ప్రణాళిక తయారు చేసి అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో న్యూడెమాక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వర్‌రావు, గంగుల దయాకర్ ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, జిల్లానాయకులు బోగి సారంగపాణి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శివ పూలక్క, సంధ్య, పివైఎస్ జిల్లా నాయకులు గంధ్రతి హరిబాబు, మల్లయ్య, వెంకటరెడ్డి, నరేందర్‌రెడ్డి, సాంబయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : డిఈఓ

నెల్లికుదురు, మే 29, ప్రభాతవార్త

పాఠశాలలు పున:ప్రారంభమయ్యేలోపు పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయా లని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక ఎంఈఓ గుగులోతు రాము అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై అయా పాఠ శాలల ఎచ్ఎంలతోపాటు పాఠశాలల అభివృద్ధి కమిటీ చైర్మెన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని 31 పాఠశాలల్లో అభివృద్ధి పనులకు ఇంజనీర్ల నివేదిక ప్రకారం అంచనా వేయగా రూ.1కోటి 11లక్షల వ్యయం వస్తుందని, ఈ క్రమంలో ఈ వ్యయం నుండి 25% నిధులను ప్రభుత్వం సంబంధిత పాఠశాలల ఖాతాలకు విడుదల చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జూన్ 7లోపు పాఠశాలల్లో అభివృద్ధి పనులేవి ఉండొద్దని అలోపే పూర్తి చేయాలని, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం వరదయ్య, ఏఈఈ రాజు, వివిధ పాఠశాలల ఎచ్ఎంలు, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి కమిటీ చైర్మెన్లతోపాటు ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుధాకర్, సిఆర్‌పిలు వీరస్వామి, బి కవిత, జె కవిత, మెసెంజర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యపు నీడలో ఆర్టీసి

### -మహాలక్ష్మి పథకంతో రద్దీగా మారిన బస్సులు

పరకాల- ప్రభాతవార్త:



నిర్లక్ష్యపు నీడలో ఆర్టీసి బస్సులు దర్శన మిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఆర్టీసి బస్సులు అను నిత్యం రద్దీగా దర్శన మిస్తున్నాయి. దీనికి అనుగుణంగా ప్రభుత్వం బస్సుల సంఖ్యల సంఖ్య పెంచకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవ్వడమే కాకుండా మహిళలు సైతం అసహనానికి లోనై జుట్లు పట్టుకోవడం తదితర సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. పరకాల పట్టణంలోని ఆర్టీసి ప్రయాణ ప్రాంగణం నుంచి పలు ప్రాంతాలకు వెళ్లే బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. హన్మకొండ, భూపాలపల్లి, హైదరాబాద్, కాళేశ్వరం తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సులు లేక ప్రయాణికులకు తీవ్ర ఇబ్బం దులకు గురవుతూ ఒకరిని ఒకరు తోపులాడుకుంటూ బస్సుల్లో ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సు డోర్ లేకపోవడంతో ప్రమాదం సంబవించే అవకాశం ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి సెలువులు, మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలతో బస్టాండ్ ప్రాంగణంతో పాటు బస్సుల ప్రయాణం రద్దీగా తయా రయింది. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఎక్కువ సంఖ్యలో బస్సుల ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

భూపాలపల్లి, మే29, ప్రభాతవార్త



నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. పట్టణంలోని మున్సిపాలిటి కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డీఎస్పీ సంపత్‌రావు మాట్లాడుతూ వచ్చే వానాకాలంలో రైతు లకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరఫరా చేయాలని అదే సమ యంలో తప్పకుండా బిల్లులను సైతం ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించినట్లు తేలితే పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం విక్రయాలు చేయాలని, అధిక ధరలకు విక్రయిస్తే తప్పవని అన్నారు. ఇదిలా ఉండగా ఆజం నగర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ వరి విత్తనాలు నిలువ చేశారనే పిర్యాదు మేరకు కేసు నమోదు విచారణ చేప ట్టినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్, జిల్లా వ్యవసాయఅధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీలు

బయ్యారం, మే29, ప్రభాతవార్త



వానాకాల సీజన్ ప్రారంభ మవుతున్న నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంతో పాటు మండలం లోని కొత్తపేట గ్రామాల్లో డివిజనల్ ఏడిఏ ముప్పిడి లక్ష్మీనారాయణ ఆకస్మికంగా విత్తనషాపులపై తనిఖీలు నిర్వ హించారు. ఈ మేరకు బయ్యారం ఆగ్రోస్ సేవాకేంద్రం, మదీన ట్రేడర్స్, బిస్మిల్లా ట్రేడర్స్ షాపుల్లో ధరల పట్టిక, స్టాక్‌బోర్డు, స్టాక్ రిజిస్టర్, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్ పరిశీలించారు. పలు షాపుల్లో రైతువారి రిజిస్టర్ లేకపో వడంతో షాపు యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ కమిషనర్ కొత్తగా రైతువారి వివరాల రిజిస్టర్ ప్రవేశపెట్టడం జరిగిందని అందువలన విత్తనషాపు యజమానులకు ఏడిఏ రెండు రోజుల సమయం మాత్రమే ఇచ్చినందున రిజిస్టర్ తెప్పుకొని పకడ్బందీగా రైతుల వివరాలను నమోదు చేయాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి బానోత్ రాంజీ, ఏఈవోలు ఉన్నారు.

# ఎమ్మెల్సీ పదవి ఎవరిని వరించునో..?

**ఎమ్మెల్సీ పోలింగ్‌పై అంచనాల్లో అభ్యర్థులు.. నేతలు**
**మొదటి ప్రాధాన్యత ఓటుతో ఫలితం తేలుతుందా అన్న అంశంపై చర్చ**
**రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించాల్సి వస్తుందని ఉత్కంఠ**

**బీబీనగర్, మే 29 ప్రభాతవార్త :** వరుసగా జరుతున్న ఎన్నికలతో గెలుపోటములపై చర్చ ఉత్కంఠ రేకెత్తిస్తోంది. మొన్నటి వరకు అందరి దృష్టి లోక్‌సభ ఎన్నికలపై ఉండగా, ఇప్పుడు వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో గెలుపు ఎవ్వరిదనే అంశంపైకి చర్చ మల్లింది. మూడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ సరళి, శాతాన్ని పరిశీలిస్తున్న రాజకీయ పార్టీలు పరిస్థితిపై అంచనాలకు రాలేకపోతున్నాయి. మొదటి ప్రాధాన్యత ఓటు ఎవ్వరికి పోలయ్యాయి. క్రాస్ ఓటింగ్ జరిగిందా.. మొదటి ప్రాధాన్యత ఓటుతో ఫలితం లేకపోతే రెండో ప్రాధాన్యత ఓట్లు ఎవ్వరికి ఎక్కువ పోల్ అయ్యాయనే అంశంపై లెక్కల్లో నిమగ్నమయ్యారు.

**ఆరా తీస్తున్న అభ్యర్థులు..**

సోమవారం సాయంత్రం పోలింగ్ ముగిసినప్పటీ నుంచే ఓటింగ్ సరళిపై అభ్యర్థులు ఆరా తీయడం నిమగ్నమయ్యారు. అభ్యర్థులతో పాటు రాజకీయ పార్టీల నాయకులు మూడు ఉమ్మడి జిల్లాల్లోని తమకు తెలిసిన వారికి ఫోన్ చేసి పోలింగ్ తీరుతెన్నులు తెలుసుకోఇవడంతో పాటు ఎవ్వరికి ఎక్కువగా ఓట్లు పోల్ అయ్యాయని ఆరా తీశారు. ఈ అంశాలన్నీ బేరీజు వేసుకుంటూ ఫలితంపై అంచనాలకు వస్తున్నారు.

**మొదటి ప్రాధాన్యతే కీలకం..**

ఈ ఎన్నికల్లో మొదటి ప్రాదాన్యత ఓటుతోనే ఫలితం తేలుతుందా, లేదా అన్న అంశంపై ఆకస్తి నెలకొంది. ప్రచారం సందర్భంగా అభ్యర్థులు, నాయకులు తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అయితే పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తూ ఈ ఓట్లతో ఫలితం తేలుతుండా అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అయినప్పటికీ మొదటి ఓట్లు తమకే ఎక్కువగా పోల్ అయ్యాయని నమ్మకంగా ఉన్న అభ్యర్థులు. ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సిన అవసరం ఉందని ఎవ్వరికి వారే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



**ఫలితం తేలకపోతే..**

మొదటి ప్రాధాన్యత ఓటుతో ఫలితం తేలని పక్షంలో రెండో ప్రాధాన్యత ఓటు కీలకం కానుంది. అప్పుడు గెలుపోటములు ఊహించడం కూడా కష్టం అవుతుంది. ఒక్కో జిల్లాలో ఒక్కో అభ్యర్థికి పడే ఓట్లలో తేడా ఉంటే మొదటి ప్రాధాన్యత ఓటుతో ఫలితం తేలడం కష్టమేననే రచ్చ జరుగుతోంది. ఈ తరుణంలో రెండో ప్రాధాన్యత ఓటు ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. ఈ నేపథ్యాన మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన పట్టభద్రులు రెండో ప్రాధాన్యత ఓటు ఎవ్వరికి వేశారనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు ఎక్కువ ఓట్లు పోలయ్యాయనే ప్రచారం జరుగుతోంది. అయనకు నిరుద్యోగులు, విద్యార్థులు ఓటు వేసినట్లు చర్చ సాగుతోంది. దీంతో అశోక్ ఎవ్వరి ఓట్లను చీల్చాడనేది కీలకంగా మారింది. అలాగే బిజెపికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన వారిలో చాలా మంది రెండో ప్రాధాన్యత ఓటు బిఆర్ఎస్ అభ్యర్థికి వేశారన్న ప్రచారం సైతం మొదలైంది. ఇదే సమయాన కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తే రెండోది ఎవ్వరికి వేసి ఉంటారనే అంశంపైనే ఫలితం ఆదారపడి ఉంటుంది.

# కౌంటింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలి

**రిటర్నింగ్ అధికారి హనుమంత్ కే.జెండగే**



**భువనగిరి ప్రభాతవార్త:** కౌంటింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో జూన్ 4న జరిగే కౌంటింగ్ ప్రక్రియపై మైక్రో అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వారి విధులపై అవగాహన కల్పించడం జరిగింది. కంట్రోల్ యూనిట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పరిశీలనకు మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, రిజల్టు ప్రక్రియను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, జనరల్ అబ్జర్వర్‌కు నివేదికలు సమర్పించాలని సూచించారు. జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాధ రెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా లీడ్ బ్యాంకు అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాపులను తలపిస్తున్న ప్రయాణ ప్రాంగణం

- మద్యం ప్రియులకు అడ్డా..బీరు సీసాల దర్శనం..?
- ప్రయాణికులకు అసౌకర్యంగా మారిన బస్ షెల్టర్
- లోపించిన అధికారుల, పోలీసుల పర్యవేక్షణ





**పెన్‌పహాడ్, 29మే, ప్రభాతవార్త :** ప్రయాణికులకోసం ఏర్పాటు చేసిన ఆర్టీసి ప్రయాణ ప్రాంగణాలు మద్యంప్రియులకు అడ్డాగా మారి వైన్‌షాపులను తలపిస్తున్నాయి. గత ప్రభుత్వ ంలో మండలంలో వివిద గ్రామాలలో నూతన ప్రాంగణాలను లక్షలు వెచ్చించి నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు అందించగా, ఈ ప్రయాణ ప్రాంగణాల్లో మందు ప్రియులు మందు బాటిళ్లను తెచ్చుకొని సేవించి సీసాలను అక్కడే వడవేస్తున్నారు. దీంతో ప్రయాణికులు ప్రయాణ సమయంలో బస్సులు, వాహనాలకోసం ఎదురు చూస్తూ కనీసం కూర్చోవడానికి లేకుండా అసౌకర్యంగా మారాయి. అదే కోవకు చెందిన దృశ్యం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద మండలం ఏర్పడిప్పటి నుండి ప్రయాణికులకోసం ఏర్పాటు చేసిన ఈ ప్రయాణ ప్రాంగణం కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. ఈ ప్రయాణ ప్రాంగణం వైపు చూసిన నాథుడే కరువయ్యాడు. రాత్రి సమయాలోల బీర్ షాపులకు అడ్డాగా మారి అనేకమంది ఆకతాయిలు బీరు సేవించి బాటిల్స్‌ను అక్కడే పడవేస్తున్నారు. ఇంతా జరుగుతున్నా సంబందిత అధికారులుకాని, పోలీసులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. రాత్రి సమయాలలో ప్రధాన కూడలి వద్దకు రావాలంటేనే అనేక మంది ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పోలీసులు స్పందించి రాత్రివేళల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేసి ప్రయాణికులకు అసౌకర్యంగా మారిన ఈ ప్రయాణ ప్రాంగణాలను ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# రేపటి లోపు ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**



**భువనగిరి ప్రభాతవార్త:** ఈనెల 31లోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పోచంపల్లి మండలం శివారెడ్డిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. కొనుగోలు పూర్తి కావస్తున్నందున కొనుగోలు కేంద్రాన్ని మూసివేయాలని, జిల్లా వ్యాప్తంగా ఈనెల 31లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రామలింగాలపల్లి గ్రామంలోని కన్యకాపరమేశ్వరి రైస్ మిల్లులో ధాన్యం అన్ లోడింగ్ పనులను పరిశీలించారు. త్వరగా ధాన్యం అన్లోడ్ చేసుకొని తిరిగి లారీలను పంపాలని, టక్ షీట్లను వెంటనే నమోదు చేయాలని, రైతుల ఖాతాలలో డబ్బులు త్వరగా జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపికృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాస రెడి పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

## ఇద్దరు మృతి





**హుజూర్‌నగర్‌రూరల్ మే 29 ప్రభాతవార్త :** డివైడర్‌ను ఢీ కొట్టి ఇద్దరు మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్ మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ముత్తయ్య తె లిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం వెంకట్రామాపురంకు చెందిన కుర్రి సైదులు (40) గ్రామంలో జరిగే గంగమ్మ జాతరకు భార్య, కుమార్తె సోమికతో కలిసి వెళ్లి జాతర చూసుకొని తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం భార్య రమాదేవిని గరిడేపల్లి గ్రామంలో బస్ ఎక్కించి తన ద్విచక్ర వాహనంపై కుమార్తె సోమిని, తమ్ముడు కుమార్తె శ్రీనిధి (10) ఎక్కించుకొని వాహనం ముందు లగేజీ బ్యాగులు పెట్టుకొని హుజూర్‌నగర్ పట్టణానికి వస్తుండగా మార్గమద్యలో గోపాలపురం గ్రామంలోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీ కొట్టడంతో సైదులు, శ్రీనిధి అక్కడికక్కడే మరణించారన్నారు. ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన కుమార్తె సోమినిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించామని తెలిపారు. మృతుని భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



